


జ్ఞాన యోగం

పాటలు,కీర్తనలు,గేయాలు,గీతాలు


తత్త్వ సందేశము-సాధన పథము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

తత్త్వసందేశము

సాధన పథము

బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా కవి కృతసంహిత

❋

పరతత్త్వకీర్తనములు

బ్రహ్మర్షి మొహియద్దీన్ బాద్షా కవి కృతసంహిత

❋

శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠము
పిఠాపురం - 533 450.
తూ॥ గో॥ జిల్లా

 [మూల్యము : రు. 60-00

వి ష య సూ చి క

పుట

తత్వ సందేశము

కం. అనఘుం డీశ్వరుఁ డొక్కఁడు
డని ఏమహామద్రసూ లజాండములోఁజూఁ
పెను ఆతేజమును సదా
మనమునఁ దర్కించి నేనమస్సులొనర్తున్.

పూజ

1

విరులు కరముల తెండో
తరియింప మీహృదయ
సరసి లోపల ద్రెంపి ॥విరు॥

2

తెలిచియున్న దిస్వామి । పరమార్థమందిరము
పరఁగు జ్ఞానపుదీప । పంక్తి తమమునుబాప
కరుణారసము వెల్లి
విరియుచున్న దిభక్తి ॥విరు॥

3

తడవేల చీఁకటుల । పడరానికష్టాలఁ
బడిమాయ యనుకడలి । కడతేరకున్నారు
చెడనట్టి యీకాంతి
పడవెక్కి దాఁటెదరు ॥విరు॥

4

చననేల పాపాల । మనరానిదుఃఖాల
గని క్రుంగి క్రుంగి మే । దిని బుట్టివ్యసనాల

మునింగిపోవుట చాల

తునింగిపోవుట మేల ॥విరు॥

5

స్వాగతంబిడి చేయి । చాచి రమ్మనుచుండె

ఆ గురుస్థానమున । కాకాంతి ధామమున

కేగి ఉంరలిషాతో

భాగధేయము గాంచి ॥విరు॥

ధ్యానము

1

అజ్ఞానపు తెరలో నా । హరి తోఁచెను చూడు

జిజ్ఞాసను మబ్బున నెల । చెన్నారెను నేఁడు

2

కన్నీళ్ళను దావాగ్ని । కణజాలము గలదు

కిన్నుల యెద రుధిరములో । కెరటంబులు గలవు

3

రాధానయ నాబ్జములకు । రవియుదయించినను

మాధవుఁడే యగపడు విను । వీధులువెలుఁగఁగను

4

శుక్తికలో ముత్యమ్ములు । శోభిల్లుచు నుండె

భక్తిని ఉమరలిషాకవి । భగవంతుఁడె నిండె

నివేదనము

1

ఏమియ్యఁగలను । స్వామికినేను

ఏమియ్యఁగలను

ఈమహిలో పార్వ । ఖౌముఁడవు నీవు
ఈమహిలో వట్టి । నిఱుపేదను నేను ॥ఏ॥

2

నినుఁజేర మఱచి । మాయనువదలు
కొనలేక వెఱచి

కనక కిరీటాలు । ఎనలేని భాగ్యాలు
గొన దోసిళ్ళను । బోయు నినువదలుకొన్న ॥నేనే॥

3

పృథువసువ్రలను । మాపై గురిసి
పృథివినిండఁ గను

శిధిలము కానట్టి । నిధులెన్నొ కూర్చితివి
విధిః నీకర్పణ సేయ । కధముఁడ పతితుఁడనై ॥ఏ॥

4

జగములునీవె । సచరాచర
మగువసుధనీవె

అగపడని స్వర్గాలు । దిగువున్నలోకాలు
గగనవీధులు నీవె । తెగినీది కానీది- ॥ఏ॥

5

ప్రణవరూపుఁడవు । సర్వమునీలో
నణఁచి యగుపడవు

గుణములలోఁ బుట్టి । అణువులలో మెట్టి
తృణములు చేఁ బట్టి । మఱు లని చెప్పి ॥నేనే॥

6

ప్రతిదిన దినము । ఈదుఃఖము
బాధించు నేదను

బ్రతికినన్నాళ్ళు నీ । పదముల శిర మంచి
గతినీవెయని రెండు । కన్నీళ్ళ కన్న ॥నేనే॥

7

నిను జూచు కొఱకు । కన్నులుకాయ
లను గాచెనాకు
మనసుపై తెరదీసి । గనిన ఉమరలిషాను
గనిన తీరున గనుమా । ఖైలలిగురుదేవ ॥ఏ॥

తత్వము

1

వెఱ్ఱులై తిరిగెదరు జనులార
నిజమింత దెలియక వెఱ్ఱులై తిరిగెదరు జనులార,
మట్టికిరువది యైదుకొమ్మలు
తొట్టులారయతొమ్మిదున్నవి
సట్టు సట్టున తిరుగుపక్షి
తుట్టు మని పోతేను మిథ్య ॥వె॥

2

ఏడు కొండలుచుట్టి కుండలి
పాడుచున్నది ప్రణవనాదము
తోడనే మనసవెడు చేటిక
యాడుచున్నది జీవనాటిక ॥వె॥

3

పంచకోశము లనుసరించి
పంచవాయువులను నటించి
పంచవిషయములను కలంచి
సంచరించెడు హంస నెఱుఁగక ॥వె॥

4

సుందరంబగు సరసులోపల
మందిరం బొక టున్నదదిగో
అందులోపల వెలుఁగు దీపము
ముందు నిలిచిన చక్రి నరయక ॥వె॥

5

ఒక్క చూపునఁ గాంచితేను
ఒక్క మాటను తెలిసి తేను
ఒక్క జ్యోతిని నిలచితేను
నిక్కముగ తను దెలియఁగలరు ॥వె॥

6

చంద్రుఁ డెవరు చుక్క లెవరు
ఇంద్రుఁ డెవరు ఈశుఁ డెవరు
ఇంద్రియంబులు కట్టిచూచితె
యిన్ని తానై యుండలేద ॥వె॥

7

బంతిచెట్టు పసరుదైనా
బంతిపువ్వు పసిమిదౌను
అంతె చూడు నరుఁడుగూడ
వింతగా హరి యగును నిజము ॥వె॥

8

నీటిచుక్క ముత్యమైతే
తేటియెంగిలి తేనెయైతే
సూటితప్పని గురుని మంత్రము
కోటిసూర్యుల కాంతికాద ॥వె॥

9

బురదలోపల పద్మమైతె
ఉఱుములోపల మెఱుపు మెఱసితె
తరువులోపల నగ్నియుంటె
నరునిలో దేవుండు గలఁడు ॥వె॥

10

ఆకసంబున నల్లమబ్బు
తోఁకచుక్కను తళుకుబెళుకు
వేకువందున నెఱ్ఱకాంతి
మీకు సంసారంబు లంతె ॥వె॥

11

ఒకటిలో నొక సంఖ్యయున్నది
ఒకటిలేక సంఖ్యలేదు
ఒకటి పుట్టిన చోటు మనకు
ఊహకూడ చొఱకయున్నది ॥వె॥

12

ఆదియందున నీవె యుంటివ
నాదియందున నీవె గలవా
వేదభావము తెలిసితే నీ
ఖేదబ్రహ్మము తానెగాదా ॥వె॥

13

దీనిభావము తెలియవలసిన
పూని ఉం రాలీష కవివలె
జ్ఞాని శ్రీ యా ఖైలలీగురు
స్వామి పాదము బట్టవలయును ॥వె॥

కలిసంహారము

1

రారేమి అక్కలారా
ద్వారాలు తీయరేలా
క్రూరుఁ డాకలి కల్కికి
ప్రారంభమయ్యె
పోరు మిన్నులు ముట్టఁగ ॥రా॥

2

నిప్పులు గురిసె నభము
అప్పుల ముంచె జగము
విప్పి విప్పని బందాలు
తప్పించుకొనుచు
చప్పుచప్పున పరువెత్తి ॥రా॥

3

ఏళ్ళన్ని పొంగె నందు
ఊళ్ళన్ని మునిఁగె ముందు
బళ్ళ బాటలు కల్గు నా
కళ్లారఁ జూచి
వెళ్ళ వెళ్ళఁడు బైటకు ॥రా॥

4

చీఁకట్లు దిశలు నిండె
వాకళ్ళ మంచు పండె
వేకువ యింక రాదేమో
ఆకాశవీధి
తోకచుక్కలు కన్నారా ॥రా॥

5

నాగళ్ళు దున్నినట్టి
రాగాల మబ్బు మళ్ళ
దాఁగె చంద్రుఁడు మింటను
ఆ గంటలోనె
తూఁగి చుక్కలు రాలెను ॥రా॥

6

చదలేటి యంచపిండు
కదలేటి మబ్బుకొండ
కెదురు రెక్కలు ఉవ్వఁగ
రుధిరంబు గురిసె
పదులై లోకము ముంచఁగ ॥రా॥

7

పాతేటి యేటియడుగు
జాతేటి నెలల వెలుఁగు
తేటి చూచిన చెంగలువ
గోరింటలోను
దూటి నింపెను నెత్తురులు ॥రా॥

8

పాతాళవీధి కేగి
లోతైన జలధి దాఁగి
భీతిఁ గలిగెడు లోకాల
కేతెంచి వచ్చె
దూత కర్షకము లియ్యరె ॥రా॥

9

కలి కల్కి యుద్ధమంపె
తలకట్టు విప్పి కట్టె

కలికి కెంతటి రోషమొ
అల యాదిశక్తి
చలము గెలిచెను చూడఁగా ॥రా॥

10

ఈ కల్ప మంత మొందు
ఆ కల్కి రాజ్యమందు
శ్రీ కయి ఉం రలిషాకవి
కా షై లలీషుఁ
డీ కథార్థము చెప్పను ॥రా॥

గాలిపాట

1

నే నెవ్వరో మేన । తా నెవ్వరో తెలియబోదు
కానరాని కోన । లోనుండి యేనాడొ
ఈనాడు ఈ నర । జన్మమెత్తి
నే నని గర్వించి । యేదొ ఒక్కనాడు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

2

రేయెల్ల వెన్నెల । గాయుచు చరమాద్రి
బోయి మోమును వాంచి । చందమామ
యే యూసు ఆమెతో । యెఱిగించెనో మనకు
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

3

పూలవాసన లెన్నొ । మోసి తెచ్చిన
చల్లఁగాలి యొదలు । పులకరింపజేసి

ఆలోచింపుచునుండు । నంతలో ఏదిశకో
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

4

కలిమి తానై వచ్చి । కలధౌతసౌధాల
నిలిపి యుయ్యాలలందు । నూపియూపి
కలగన్న చందాన । నిలయమౌ క్షణములో
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

5

వనములో పక్షులు । వసియించి యానంద
మున గూడి తమతమ । పాటపాడి
దినము గ్రుంకంజూచి । దిగులొంది గూండ్లకు
చెప్పిపోవుట కవి । చెప్పి వచ్చినవా ॥నే॥

6

నీలమేఘములందు । నిలిచి వెన్నెలకన్న
మేలైన కాంతుల । మెఱసి మెఱసి
కాలగర్భములోన । పాలై యగపడకుండగ
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

7

అకలంకు డైనట్టి । ఆ ఖయిలలీ గురువి
ప్రకటించు మంత్రాల । పాడి పాడి
ఇక రాని యీ కర్మ । ఉంకాలిషాకవికి
చెప్పిపోవుట కిది । చెప్పి వచ్చినదా ॥నే॥

నిర్వాణగీతము

1

తుది మీరేగతికిఁ బోదురో–మీరేగతికిఁబోదురో
తుది మీరేగతికిఁ బోయి

మొదలు తెలియని యా యగోచర
పదము నిర్వాణంబు ననియెడు
సదనమునకో - శూన్యమునకో
కదలిపోయి చూడనుంటిరి
ఈ దృశ్యమంతా
వదలివేసి వెడలనుంటిరి
అది మహా యపవర్గమార్గము
ఇది ఇహాన కుపాధివర్గము
ఇది తొలంగిన లేదుమోక్షము
ఉదకమై వర్షించి నేలకు ॥తుది॥

2

ఇహము చూచి వదల నేరరు
ఇందున్న మోహ
మహిమలేమొ పలుకఁబోవరు
మహి మహాభాగ్యములు దుఃఖ
సహితమైనను పూలవన మని
బహువిధంబుల పొగడి కర్మ
కుహరములలోఁ జిక్కి పాప
రహితమైన పదవి బాసితిరి
అందున్న జ్ఞాన
మహితమైన తెరవుపీడితిరి
దహన సంస్కారమున తనువు
తుహిన కణముగ నెగిరిపోవ
విహితులాపై రారు మీరే
గుహనొ గర్భములోనొ గూలి ॥తుది॥

3

ఆకలంబులు కదలుచుండును

అందున్న జీవి

వ్యాకులంబును బొందుచుండును

మీకు వానికి భేదమేమి

శోకమోహ భయావకాశము

లేకమే గద దృశ్యమగు నీ

లోకమందలి యెల్లవారికి

ఆకులోపల ఆకు నేననుచు

అందున్న తన వి

వేకమందున నాత్మగలదనుచు

ఆ కళాలోకంబులో నా

లోకనంబును జేయఁగలిగెడు

మైకమున నీశ్వరునిఁ గాంతురు

లేకపోతే జారిపోయి ॥తుది॥

4

తనువు నేనని విడువనోపరు

నూరేండ్లు బ్రతికిన

తనకు తానై తెలియఁజాలరు

తనువు మీరే మనము మీరే

కనులలోపల పాప మీరే

తను నెఱింగిన తత్వమందు

తనకు తానే తెలియుచుండ

తనువు వేరే బాయనేరదు

దృశ్యమున మీరు

గనిన మరణము మరణమే గాదు
వినుఁడు రజ్జువు సర్పమనుకొని
కనులు తెలిచియు భ్రాంతివిడచిన
గనిన నొక్కటె రెండుగాదు
తనువు జీవుల కల్లెఱుంగుఁడు ॥తుది॥

5

ఒక్కమాటలో నెఱుంగుడీ
మీరున్న చోటు
ఒక్క సూటిలోన పొందుడీ
ఇక్కడక్కడ వెలుఁగు జీవుం
డొక్కఁడే దేహమిది ప్రకృతి
నిక్కముగ ఛాయాస్వరూపము
లెక్కలేనిది దీనితీరును
దక్కి శ్రీయాఖైలలీగురుని
పద కమలములకు
మ్రొక్కి ఉంరాలీషకవి గతిని
చుక్కలిలపై రాలినను భువి
ప్రక్కలైనను మానకేనను
ముక్క తెలిసేదాక సాధన
చక్కగా గావింప కుండిన ॥తుది॥

హారతి

హారతి జయజయ హారతి
శ్రీ గురుదేవ ॥హా॥
గైకొనుము స్వామి

1

నీరాజనములు నీ । పేరు పేరునఁ గూర్చి
ఆరాధించుచు భక్తి । నర్పించు కర్పూర ॥హా॥

2

పరమభక్తులు జ్ఞాన । భరిత సాధ్వీమణులు
కరములు మోడ్చి యీ । విరి పళ్ళెరముననిచ్చు ॥హా॥

3

పరతత్వ తేజమున । వరములు మాకిచ్చి
యరయు ముమరలిషాను । నరసి నట్టుల నిదిగో ॥హా॥

నిరాశ

1

ఎవ్వరికి లోకమందు
ఎప్పటికి ఏమిగలదో
ఎవ్వరికి ఏమియెఱుక
ఎఱుకఁ జెప్పేవారు కలర -
ఎఱుకఁ జెప్పేవారు కలర -
మఱుఁగు విప్పేవారు కలర ॥ఎవ్వ॥

2

ఏమికర్మఁ జేసినాను
ఈశ్వరునిలో నున్న నేను
భూమిపైని బుట్టి మాయను
బురదలోను పొర్లిపోవ ॥ఎవ్వ॥

3

ఎందుకు ఈ నరుని జన్మ
ఎందుకు ఈ నరుని కర్మ

తత్వ సందేశము

ముందుకు ఏనఱక మున్నదో
ముప్పగడిచే దాఁక నిజమా ॥ఎవ్వ॥

4

పూవు నైతె కొన్నినాళ్ళు
తావి విఱిసి సొగసు మీఱి
భావ వీధుల సంచరించి
బట్టియుందును హరినిగాని ॥ఎవ్వ॥

5

రాయినైతే రప్పనైతే
కాయనైతే కసరునైతే
ఏయుపాయము చేతనో నే
నా యనంతుని బట్టియుందును ॥ఎవ్వ॥

6

మంచి చేసిన పనికిరాదు
మంచి వదలిన పనికిరాదు
మంచి చెడ్డల ఫలములను నా
సించ కుండ నుండలేము ॥ఎవ్వ॥

7

పాలుపోసి పెంచుచున్న
వారె కీడు కోరవచ్చు
కాలమందె మేలు లేదు
మేలుజేసి యేడ్వనేల ॥ఎవ్వ॥

8

ఒరుల కపకృతి నేయకున్న
ఒరుల ధనములు ముట్టకున్న

నరులు బాధలు పెట్టుదురు పు
ష్కరుడు నలుని పెట్టినట్లు ॥ఎవ్వ॥

9

ఆకసమునఁ దిరుగుచున్న
లోకమునకు మిత్రులైన
రాక చంద్రుని సూర్యుని యా
రాహుకేతులు మ్రింగుచుంద్రు ॥ఎవ్వ॥

10

రాముఁడు రారాజె గాని
రావణునితో రట్టుదగిలి
భామను విడనాడి యెన్నో
బాములను బడి బ్రతుకవలసె ॥ఎవ్వ॥

11

నేను దేవుం డన్నవాఁడె
మానుషూరు*ని ఉరివిదీసిరి
మేనులో దేవుండు లేఁడ
నేను దేవున కన్య మగుదునా ॥ఎవ్వ॥

12

సార్థవాహులు అపుడె గమ్య
స్థానమునకుఁ జేరుచుండిరి
అర్థవాదమందు నేను వి
వర్థకముగ వెనుకఁ బడితిని ॥ఎవ్వ॥

13

కలిమి యెల్లకాల ముఁడి
కాలమునకు పనికిరాదు

---

* అహం బ్రహ్మాస్మి అన్న ముస్లింయోగి మన్సూరు.

తెలిసి ఉమరాలిషా కవి తా
తెలియఁ జెప్పెను తెలిసికొనుఁడీ ॥ఎవ్వ॥

జీవుని కథనము

జీవుని కథనము జెప్పెద వినుము
ఈ విశ్వమును జేరఁగ వచ్చిన త్రోవ ॥జీ॥

1

ఆ విరాట్టునుండి అనాఁడు తెగిపోయి
ఆవిర్భవించి మర్త్యాకార మందఁగ
చావు పుట్టుక లనెడు ద్వైధీ
భావములఁ బడి జడుని కైవడి
కేవలాజ్ఞానాంధకారమె
తావలంబగు తనువు తానను ॥జీ॥

2

ఈ పంచభూతాల నిమిడిన విషయాల
ప్రాపుజేరి ప్రపంచములోపల
ఆపద లనుభవింపగను జనిమించి స
ద్రూపము చెడి యేదో రూపము గైకొని
కాపురము జేయుచును సతి సుత
రూప తాపత్రయములను బడి
ఆ పరబ్రహ్మస్వరూప మ
హా పదార్థము మఱచి తిరిగెడు ॥జీ॥

3

శారీరకపు సౌరు కారణమగు తీరు
కోరి పుత్ర దారేషణావస్థల

మీరఁగలేక సంసార ఘోర పారా
వార మీదు దారి నేరక గాఢాంధ
కార మగు ప్రారబ్ధ కర్మా
గారమున బడుఁ దగుచు తొంబది
యాఱు చక్రము లున్న తనువును
ఈ రథంబును నడుపుచున్న ॥జీ॥

4

రేలని పగలని కాలచక్రములోని
కీలు తెలియలే కార్తి ప్రాప్తై కల
కాలము విషయసౌఖ్యాళి నోలలాడి
యీ లోకమే నిజమం
చాలోచించి యెపుడో
కూలి యీ తిరుగలివి బోలెడు
కాలనిహతిని బూడిదై తుద
ధూళిధూసరములను గలిసి వి
శాల విశ్వము విడిచిపోయే ॥జీ॥

5

మాయయు ఆ ప్రతి ఛాయయు గల యుపా
దేయమైన యీ కాయమే యీ యవి
ద్యాయుత మగు దేహావరణ విక్షేప
మై యెవ్వుః కూటస్థమై యున్న పరమాత్మ
కే యుపాధియు నింద్రియంబులు
వీ రజస్సత్వాది గుణములు
నే యవస్థల నంట కిది జల
తో యజంబుల తీరు దనరు ॥జీ॥

6

అణురూపముగ మారి జనని గర్భముఁజేరి
జననమొంది బాలేందు బింబాకృతి
దినదినము పెఱిగి జీవన నాట్యరంగమున
జని కాలుమోపి నర్తనము జేయుచు స్వీయ
ఘన మహోచరితంబు బాడుచు
వినుచు నీ మూన్నాళ్ళ బ్రతుకును
గనుచు నిది తనదనుచు తుది కల
గను విధంబున విడిచి నడిచే ॥జీ॥

7

ఈ కర్మవాంఛల చీకాకుపడి చాల
శోక మోహ భయైకమౌ నూహల
ఆకాశమునకు భూలోకంబునకు త్రాళ్ళ
తో కట్టి యూగఁగ ప్రాకి ప్రాకి యెపుడో
ఈ కళేబర మిచట విడచియు
నాకమున కేకాకియై యా
భీకరములగు పథములను బడి
పోక మునుపే తెలిసికొనుటకు ॥జీ॥

8

ఆఱాఱు తత్వాల మీఱిన యోంకారా
కారమైన యాకారమె జీవుఁడు
ఆరూఢి సుషుమ్నాదారి నివ్వెరిమల్లు
తీరు మెఱయుచు హరిని జేరు ధారణయందు
ఆ రహస్యము తెలిసి ఉమ
రాలిషాకవి వలెను సాధకు

డాఱితేఱి వివాద మణచియు
నూరకొను వానందమందుచు ॥జీ॥

,

(శ్రీవాణీశా అనువరుస)

1

ఓ కారుణ్యా గణ్యా శరణ్య
ప్రపుణ్య ॥శ్రీకా॥
లోకవందిత హిత । శ్రీకరా శ్రిత
లోకపాలకా మమ్ము కా । పాడుమికా భయవారకా ॥ఓ॥

2

పాప తాపములుడుప । నాపదలను బాప
రూపమెత్తు వాఁడా । దీపించు ప్రోడా
కాపాడు తేఁడా । మాపాలి లేఁడా ॥ఓ॥

3

సూర్యచంద్రుల వల్ల । శోభిల్లెడి వెల్ల
కార్యములను నీ వై । శ్వర్యముల తా వై
ఆర్య గుణఖని వై । ఉమాశ్రిలిష నుతి వై ॥ఓ॥

అన్వేషణము

1

ఎఱుఁగుట యెట్టులో
హరి నెఱుఁగుట యెట్టులో
తెలి విదె యని మఱుగూ
వెరపై మెరపై యిరులను బాపెడు హరి ॥నెఱు॥

2

దురిత భవంబులు । దురిమియు మాయా
వరణ మెల్ల ద్రోసి నీ । చరణాబ్జ
యుగంబుల మోసి
శిరమిడి జోహారులు జేసి
అఱువది నాలుగు విద్యలు వచ్చిన
తఱగని రాజ్యములెన్నో యున్న
తెఱకావల నున్న నిన్ను జూడన్
తరమాయని యఱచెద రహహా ॥యెఱ॥

3

చిల్లర పూజలు సేయ నా
యుల్ల మొల్లదేమో దేవా రా
జిల్లె దీవు జగమీవయై
యెల్లలోకములను బ్రోవ
తల్లివగుచు తండ్రివగుచు
కంటికి ఱెప్పవోలె
నెల్లవేళ నెంతో చల్లఁగఁ బ్రోచెదు
వెల్లడవక పసిపిల్లలట్లు మమ్ము
జూచె దైనను ॥ఎఱ॥

4

జపములు తపములు నుపవాసంబులు
అపరిమితముగా సలిపి ని
ష్కపటంబుగ నిన్నెద నిలిపి
యెపుడును లక్ష్యార్థము కలిపి
విపుల భవన్మహనీయ మహోకృతి
విపరీతోన్నతి విశ్వమయంబును

నెపమున సచరాచరములలో నీ
కృపకయి దోసిలినొగ్గుచు వేడిన ॥ఎ॥

5

ఆపద లందున నడ్డై చేయిడి
లేపువాడ వీవె నీ
రూ పిది యని తెలిసెడు తావే
తోపదు నీ వీధల లేవే
తాపత్రయముల(బడి చెడిపోయే
కాపురుషావళి నైనను గాచెడి
భూపతి వని పొగడెద రందరు
పాపహరణ పరమపురుషుని ॥ఎ॥

6

ఎందటినో కను(గొంటి, నా
ముందుదారి(గోరిస్వామి, వా
రంద రేవా వచియించి నా
రందు గాన(బడ వ దేమి
ఇందుగలవ అందులేవ
అందరు నీవకావ
సందియంబు లాత్మన్
జెందక నిన్నెదలోన(జూచి యా
నంద మొందు ఉమ్మరాలిషా వలె ॥ఎ॥

* * *

(ఏకతాళము)

మానవ జీవిత మేతీరు మారునొ
గానరా దెవ్వారికి

ఆనంద మొప్పారు। అతిశయముల మీరు
ఏనాడొ పడిపోవును ॥మాన॥
ఆనాడు దుఃఖాల మేఘాలు వర్షించు
మానస మను బీస్కు। మునిగి నీరయిపోవు ॥మాన॥
ఏలాటి చిత్రాలు। కాలగర్భమునందు
గ్రాలి రానున్నవో - ॥మాన॥
ఫాల ఫలకమందు వ్రాలు జరిగి తీరు
ఏలాటి యత్నాలు నేలపాలై పోవు ॥మాన॥
తెలివితేటలు సున్న కలిమి పోయెడునాడు
గవ్వకు మారవుగా। గుడ్డి గవ్వకు మారవుగా ॥మాన॥
ఖలుఁడని యనిపించు। తులువా యని తిట్టించు
ఇలువెళ్ళఁగొట్టించు, కలవంటి దీ బ్రతుకు ॥మాన॥

• • •

ఇవిగో పూవులు స్వామి
ఇవిగో లాజలు స్వామి
ఇవిగో పూజలు స్వామి
ఇవి గైకొన వదేమి
నా సామి
నా లేమి
నే నేమి
ఈయగలను-నీకు
ఇయ్యగా గలను-
మనసునే
వేలు భక్తులు నీకు
వేలు పూజలు నీకు

వేలు ౹మొక్కులు నీకు
నీలోన నే నొక్క
నెరసూ నైన కాను

వచ్చి వచ్చేదాక

1

వచ్చి వచ్చేదాక
వచ్చి వాయెత్తి పిలిచావు
వచ్చి వాకొట్టి లేపావు
వచ్చి వాపోయి తిరిగావు
వస్తే చూపిందేమి
వస్తే చెప్పిందేమి
ఒక మాటలో నైన
ఊసు చెప్పావ
ఒక పాటలో నైన
మరుగు విప్పావ.

2

వెలగొన్న ముత్యాలు
తలంబ్రాలు బోసితే
అలకా పురాలన్ని
అగపర్తు నన్నావు
ఊర్ధ్వలోకాలన్ని
వెలిబుత్తు నన్నావు

3

పాతేటి యేటిలో
పారాణి అగపడితె

ఆ రూప మెవరిదో
అడిగిచెప్పావ; మాకా
అడుగు చూపావ; మా
నుడులు విన్నావ.

4

గంగ పొంగే చోట
సింగారు ఆ తల్లి
నింగి మెఱసేలాగ
తొంగి చూచాను-
ఆ చూచే-
త్రోవ చెప్పావ-ఆ
క్రేవ తొక్కావ-

5

ఆ వెండి కొండపై
ఆ స్వర్గ మగపడితె
దేవతా కలశాల
తే నిచ్చినావ! ఆ
దేవతా గానాల
విన నిచ్చినావ, స్వామి!

6

ఆ పర్వతాలలో
ఆ పరంజ్యోతిలో
రూపించు నీ రూపు
చూపవచ్చావ-అది
చూడనిచ్చావ-ఆ సాంత
మది-చూడ నిచ్చావ.

7

మంచు కొండలెక్కి
నించోని చూచి పా
పంచాల పాతాళమునకు
పోయావు; మా
కధలె విడిచావు.

8

బాట పొడవున వన
స్పతులు వస్తూవుంటె
మాటలాడే విధము
మాకు చెప్పావ-మా
మనసు నిలిపావ.

9

చీకట్ల చదలేటి
వాకళ్ళ తలుపులు
నాకవాసులు తీసి
మాకేసి చూచితె
ఆ కబురు
మాకు చెప్పావ-మా
మాట తలచావ.

10

ఆ చిత్ర చిత్రాలు
ఆ చెంచు గూడాలు
ఆ చాటు మాటులు
చూడ నిచ్చావ-
అడగ నిచ్చావ.

11

రాగాల వీధుల్లో
నాగ స్వరాలలో
మూగవాళ్ళగ పెట్టి
లాగి వేశావె-మ
మ్మాగ నిచ్చావె-నిమిష
మాగ నిచ్చావె-

12

కురుపాండు యుద్ధాల
క్రొన్నెత్తు టేరుల
చెరువులను నిర్మించి
చెప్పి గీతాలు-అడి
తప్పి పోయావు-

13

కడలి కెరటాలెక్కి-
సుడులలో పడవైచి
నడిదారి హరిచేరి
అర్థించినాము నిన్ను
దర్శించినాము.

14

ఈ జీవ యాత్రలో
నే జేయు యాత్రల
పూజించు నా స్వామి
ఆలీషా పొమ్మన్నరాదా.

,,,

1

నిను గనుగొన నా మనము తపించె నన్
గనుగొన వపార కరుణా భరణా ॥నిను॥

2

అన్నియు నీవని అర్పణ జేసితి
నన్నెడ బాయుట న్యాయమాస్వామి ॥నిను॥

3

నీలో నే నొక నెరసును కానో
ఆలోచింపుము ఐక్యముజెంద ॥నిను॥

4

నావా రెవ్వరు నీవేకావా
ఆవలగల నాతావే నీవని ॥నిను॥

5

హృదయము వీణాకృతి కృతిపాడుచు
అదె నినుబిలుచు నుంరాలీషావలె ॥నిను॥

తొట్టిపాట

1

శ్రీమీర వరము లిడఁగా
భక్తులదె ముకుళితాంజలి వేఁడఁగా
ఆ మహాస్వామి కలికి
అవతార మెత్త సంకల్పించెను ॥శ్రీ॥

2

స్వర్గీయ దివిజ కోటి
నిర్గమన విధము లేర్పడఁజెప్పెను:
భర్గ లింద్రాదు లపుడు
అర్గి రాయాదేశ రారాజులై ॥శ్రీ॥

3

కల్ప వృక్షపు పంక్తులు
కనక కామధేనుల మందలు
వేల్పు వైణానికులుగా
రే కెత్త దిశలకై । సాయించిరీ ॥శ్రీ॥

4

అమృత వాహిని కురియగా
సమకట్టె మెరపుమెరసిన తీరుగా
తమసులిల దిగజాతెను
విమల వాఃపూరముల్ విరజిమ్మెను ॥శ్రీ॥

5

గగనాల ఘంట ప్రమోగె
నిగమాల నుడులుమార్మ్రోయించెను
యుగయుగాంతర సంధిగాఁ
దగుననుచు ప్రజలు నాకర్ణించిరీ ॥శ్రీ॥

6

ఆకాస యానములను
అంబుధుల గర్భాల భేదించియు
రాకాశశాంకుఁ డనఁగా
లోకాన బాలుఁడై జన్మించెను ॥శ్రీ॥

7

ఈ బిడ్డ జై వాత్సకుండు
ఈబుడుత లోకాలనేలు ప్రభుఁడు
ఈ బాల శశిబింబమా
మాపాలి పెన్నిధిగ రూపించెను. ॥శ్రీ॥

8

సూర్యచంద్రులు నేత్రముల్
ఫాలంబు రుజ్మండలము చూడఁగా
శౌర్యంబు సొంపారఁగా
నవ్వువెన్నెల నవ్వి నవ్వించెను ॥శ్రీ॥

9

దృష్టిఏటికి తగులును
దుష్టసంహార కరుఁడుగఁ బుట్టెను
అష్టకాంతల తోడను
ఆవిర్భవించె హరి అవతారమై ॥శ్రీ॥

10

నాదాతి బిందాతియూ
కళాతి ప్రణవాతి ఆదిత్యలూ
ఆదిఫాలదరిలు
నాగకన్యలు లాలియని పాడిరి ॥శ్రీ॥

11

ఈ రేడులోకములకు
ఈరేడు సిరులు గురియును నేఁటిగా
ఆరామలెల్ల తోడై
గాతాబుఫట్టి తొట్టిని బెట్టిరి ॥శ్రీ॥

12

జయహారతుల నిచ్చియు
పళ్ళాల ఫలహారములు పంచుచూ
నయగాన కళలు చెలఁగా
హైహాయలుపాడి అభివర్ణించిరీ ॥శ్రీ॥

13

పాడిపంటలు పండునింకా
పాలేరు లేరుత్రై ఏపారగా
తోడునీడై ధర్మము
కాపాడు మాకాతఁ డాదర్శమై ॥శ్రీ॥

14

నిత్యకళ్యాణ మింటా
పచ్చతోరణలు వ్రేలుచు నుండఁగా
సత్యదేవత లెల్లరు
ఆశీర్వదింపగా నిదెవచ్చిరి ॥శ్రీ॥

15

ముత్యాల ముగ్గుబెట్టి
రంగవల్లికల వేడుక నింపుచు
నృత్యాలుసేయు చెలులు
వినుతించు కృతులు సత్కృతులారగా ॥శ్రీ॥

16

బ్రహ్మాండ మనెడు తొట్టి
వేదాలు పగ్గాలుగా కట్టిరి
బ్రహ్మాది దేవతలును
పట్టి ఊపిరి నింగికంపింపఁగా ॥శ్రీ॥

17

పవనుండు వీవఁదొడఁగె
అగ్ని ముకుళితహస్తుఁడై యుండఁగా
సవనాలు పూలు గురిసె
వసువు లందఱువచ్చి పూజించిరీ ॥శ్రీ॥

18

మంగళంబులు మ్రోయఁగా
తూర్యముల్ కైవారములు సేయఁగా
రంగారు నీపర్వము
ఉంరాలిషాకవి వినుతించెను ॥శ్రీ॥

సురటరాగము ఆదితాళము

కోరివినుమ తత్త్వచరితము జేరి
నిజధర్మమిది మదిని మీరి
పారమార్థిక చ్యుతుఁడుశరీరి
మాయతోఁ బ్రపంచము జేరి
సారహీన సంస్కృతిలోన జారి
ప్రకృతిలోఁబడి వైరి
వారములకుఁ జిక్కి నరుఁడై
దారపుత్రులో యనుచు మూర్ఖుఁడై వారి
హితమరయుచు పరము కరిగెడు
దారేమి నారయక యవిద్యను ॥కోరి॥

• ఇది అధ్యాత్మ రామాయణములో "చేరి వినవె శౌరిచరితముగోరి" అనువరుస

2

మట్టి వంటి తనువు
స్థిరమని
పట్టి ప్రేమ విడవు-దీని
గుట్టు తెలియలేవు - దేహము
వట్టిరోగముల నెలవు - ఇది
వుట్టిమెఱుపు రీతి దోచిపోవును
ఇట్టిమాయమగుచు నొక్కత్రుటియే
పట్టదు నిక్కము నిజరూప మెఱుగలే
నట్టినరుఁ డధోగతిని బడి వి
రాట్టయిన యాత్మను వివిధగతి
గిట్ట భవసముద్రమున నిడి
మట్టయిచని తిరిగి మర్త్యుఁడై
పుట్టును యథాస్థితి నింద్రియముల
తట్టు జేరుతన్ను తానెవండను యోగదీక్ష
నెట్టు యార్థిక విషయవిరతి
మెట్టి స్వపరికాశ భ్రష్టుఁడౌ తుద
ముట్టన్ జనఁడు జీవుడ హరియయి ॥కోరి॥

3

కాల వశముచేత, కర్మ
కలాప భీతచేతనుఁడవై,
తేలలేక, పాతకాంబుధి
గూలి పోయితివి, ప్రేతవై
తేలి తొంటి జన్మములను గని,
బేలవై విచారపడి కడచి, యీ
లీల నిజసదనము జని గురునిగని

కీలెఱింగి చూపుదెలిసి గుణ మి
ఛ్ఛాలాలసత్వ మణఁచి శమదమ
శీలాన్వితుఁడ వగుదు. వందే
ఫాలాగ్రంబున వేణునాద
మాలాపనంబు సేయు చక్రి, య
నాలోచిత మనస్కలీలరహస్యము
ఆలోకనే సేయ రిదెతపసు
మాలికలను ద్రిప్పుకొనిన మనసు
మాలిన్య మరుగ దెప్పుడిదె తెలుపు ॥కో॥

4

మంద బుద్ధిగాక
ఇంద్రియ
బంధములను జొలక
మోహా
స్పందితుండు నగుచు చెడక
డిందివిషయ విహ్వలుఁడు గాక
అందరాని యమనస్కపదము మొద
లంది తృప్తి బొంది తానుతానై
యుందునందు నొక్కరీతి వెలిఁగి బ్రహ్మా
నంద పదవిగని చిత్ప్రకాశుఁడ వి
నిందాత్మకుఁడు పూర్ణుఁడగుణుఁడు
వందితుండు నిగమనుతుఁడు స
నందానేక ఋషుల పోలిక
నంది జడత బాసియుండు న
మంద దివ్యసుఖము జెందు జన్మల
నందఁబోఁడు యథేచ్ఛగాఁ దిరుగు

సందియంబు లేదు ముక్తి విధమిల
కుందకను కృతార్థుఁడై చనుము ॥కో॥

5

ఆదియందు నీవె
ఆయ
నాది యందు నీవె
యిటుపై
యాదిమధ్య లయుఁడు నీవె.
నాదమై యనంత మహిమా
పాదుడై తనువు గలిగిన పోయిన
బాధితుండు గాక శిథిలఘోరప్ర
మాదమౌ యవస్థలుడిగి జ్ఞానో
పాధికుఁడ వగుచు స్వప్రకాశమతి
మోనావహాము నైన తన్మయ
సాధకమున నగుపడెడు పద
చ్ఛేదం బైన ప్రతిపదార్థ మ
భేదబుద్ధి తానుగాగ వి
వాదమణఁచి యంతరాత్మ "సోహం"
పాదద్వయము జపముసేయ కృత
సాధకుండు జ్ఞానమూర్తి యెచ్చట
పాదముంచు నచ్చట స్వారాజ్యమగు ॥కో॥

6

పంచభూత మయుఁడు
ఈశ్వరుఁ
డంచు తెలియు నరుఁడు
తానదె

యంచు చెప్పఁగలఁడు
తనుతాఁ
గాంచి యేమిఱియు నతఁడు వీ
క్షించు నీమహా యజాండభాండము
మంచుబిందువో యన పరి
కించు, సమంచితమగు చరాచరము లెద న
ర్థించి, మేఘములలోన మెఱసి వ
ర్షించి, నదీసలిలమై పర
తెంచి, కుసుమ సౌరభముల
బొంచి, ఉండు కోటిలోపల న
టుంచి, రవియై రవికంటెను
మించి, యొక్కఅణువై భువి కవత
రించి, కోకిలంబునయి వనముల ధ్వ
నించ, పాటపాడి తానె సకల మ
టంచు, నెంచు విశ్వరూపముగ ॥కో॥

7

ఈ రహస్య మిందు
దెలిసిన
వారె యోగు లందు
ముఖ్యులు
ధీరు లిందు నందు
తెలుపఁగ
గోరుచుందు రందందు
ఈ
దారి నెనసి నితరులు తరింపఁగను సొం
పారఁ దలఁచి దివ్యోదివ్యోను ముట్టి

తత్వసందేశము

దారుణమైన తమ సుప్రకాశమైన
తీరున పవిత్రుఁడు హరి ప్రణవా
కారుడైన ఆ షైలలీగురుం
డీ రాదాంత మంత ఉమ ర
లీషాకవి కొసంగె భక్తై
కారంభ విదూరులకును సం
సారాగ్ని నిమగ్నులకుఁ దెలియ
నేర దిది, యమేయ దివ్య
స్ఫారంబైన సువి
చార మతీంద్రియోరుసం
స్కార చారువేదాంత తత్వార్థ వి
ద్యారాజ పదము బొందు మట ॥కోరి॥

అనుబంధము

ప్రబోధము

పైన ఆకాశంబును క్రింద నేలయుగల యీ పంచభూతాత్మక మహా ప్రపంచమునందు చీఁకటిచే కప్పఁబడి మాయా మయాత్మకమైన మహా తమోవారాశిని శరవేగముగా కొట్టుకొనిపోవు కాలవాహినికి గురియై ఏదో అనంతా గాధమైన నిమ్న సోపానములకు దిగిపోవుచున్న యీ భయంకరమగు జీవిత సర్వస్వమునందు మానవుడు జడుఁడై సంక్షుభిత మనస్కుఁడై తేల్చుకొనలేని ప్రకృతి బంధములకుఁ జిక్కి తుదకు గడ్డిపరకకైన కొరకాక కామాదుల కాశ్రయమై అహంకార మమకారము లకు నిలయమై విషయాల కాణాచియై పూరింపరాని తృష్ణచే తలఁబడి వగగూలి కరగి నీరై పోవుచున్నాఁడు. మట్టై యెగిరిపోవుచున్నాఁడు.

అయ్యో! ఇదియేనా మానవుని పర్యవసానము? కాదు. అస్థిమాంసవసా వికారమైన మానవుడు మృత్తికారేణు సముదాయమున ప్రోగుపడిన సచేతన సనాతనాధిక దివ్యవ్యక్తి శబ్ద స్పర్శ రూప రసగంధాత్మకంబగు పంచీకరణముల మధ్య మహాతేజో విరాజితములై విలసిల్లు మేఘాలలోని మెఱపులవలె ప్రదీప్తి గాంచుచున్నను, ఆవరణ విక్షేపాత్మకమైన జడప్రకృతి కాస్పదమగు అవిద్యచే ప్రచ్ఛన్నమై, ప్రభిన్న స్వరూప నిష్పత్తిగాంచి కించిదజ్ఞత్వాది గుణవిశిష్టమై వాసనా వేశితమై. నానావిధ కర్మకలాకలాప మలీమసత్వమును జెందుచున్నది.

ఇది మాటలచే, యుక్తులచే, మదములచే, వేషభూషలచే వదలునదిగాదు. అచంచల మగు మహాతపోదీక్షాదక్షమైన జ్ఞానశక్తి సాధనసంపత్తి అధ్యాత్మికయోగ విద్యావిమానారూఢమగు తేజస్సు

నిర్వికల్పమగు నిష్ఠా నిమీలిత లోచనాంతర్గత సుషుమ్న మార్గ మహత్తర జాజ్వల్యమాన మానిత ప్రభాపటలము ఏకాగ్రత, పవిత్రతర శౌచశీలాచారా వికార సుస్థిర సముపాసనోపాసిత సూనృతవ్రతమందలి లక్ష్యము లత్యంతావశ్యకములు. ఇవి లేక మెట్టవేదాంతములు రౌరవాది నరకానలములకు దారి తీసి మాడ్చి, బూడిద గావించును. అధోగతి ముట్టించును. ప్రజలయెదుట మాయగాని పరాత్పరుని యెదుట కాదు. కూటికై కోటివిద్యలున్నను, బ్రహ్మవిద్య పవిత్ర ప్రవర్తనముపై పునాదులుపెట్టి ఉన్నది. ఆ నిగూఢ సత్యము తెలిసి, తెలివి తెచ్చుకొని జితేంద్రియుడవై, అవాఙ్మానసగోచరమైన ఈశ్వర సాక్షాత్కారముకైన ఆత్రులు చూపుము. నేలఁబడినను, తిరిగి యత్నించి ప్రాకి, పడరాని కష్టములపడి పడయఁగోరుము. అప్పుడే నీ కర్మబంధము తెగును. నీ జీవరహస్యము తెలియవచ్చును. నీ మఱుగు గోచరమగును. నీవు తెర కావలనున్నావు. నీ మాయ తెర ఎత్తినఁగాని, నీలోని నిజము నీకు తెలియదు. తెలియని అంశములను తెలిసినవానివలె తెంపరివై తెగ వాగుచున్నావు. పెద్ద ఆర్భాటములు చేయుచున్నావు. ముక్త కంఠముతో దశదిశాంతములు మార్మ్రోయునట్లు గర్జించుచున్నావు. అయ్యో! నీ రక్తనాళములు బద్దలై పోయినవి. నీ జీవనపుటోలములు వసివాడిపోయినవి. నీ ప్రాణములు సొమ్మసిల్లినవి. నీవు లోలోపల కుమిలిపోవుచున్నావు. మొత్తుకొనుచున్నావు. నీకు పశ్చాత్తాపము రాలేదు, భీతి జనింపలేదు. కాని నీవొక వీఁడువలె రక్తసిక్తావలేపనమైన బ్రతుకులో పడి, వెర్రివెర్రి వేదాంతము వట్టికుండవలె పాడుచున్నావు; ఆడుచున్నావు. నీ అవజ్ఞత నీవు గ్రహింపలేకపోవుచున్నావు. నీకు నీ నిజము తెలియదు. నీవు అజ్ఞానాంధకారమున నీ ఆత్మను నశింపఁజేసికొన్నావు. నీవిఁక లేవు, లేవు. ఓ పామరుఁడా లెమ్ము-మేలుకొనుము. నీవు నీకైనచోటు వెదకుము. నీ వమృతత్వమును పొందుమార్గ మూహింపుము. రేపు మహాగాథ జనకమైన

మృతి నీ ముంగర లంగరు వేసి నిన్నాచికొని వాయువేగమున గొనిపోవ సమకట్టియున్నది. ఆ రంగము గడుచు నుపాయ మాలోచింపుము. నీవు అసలు శూన్యము-నీ శూన్యములో నీవు సద్రూపాపత్తిని సంపాదింపుము అదే అమృతము. అదే మోక్షము. అదే నీవు-అదే దారి. అదే మా ప్రబోధము. అదే గమ్యస్థానము. అదే సార్వజనీనమైన నిర్వాణము-అదే శాంతి. ఓమ్ శాంతి-శ్శాంతి-శ్శాంతిః.

ధ్యానము

ఈ భూమి ఆ సూర్యుఁడు నక్షత్రాది మహాపదార్థములన్నియు తపస్సు చేయుచున్నవి. అవి మీరు విన్న వినఁబడును. ఈ సంగతి వేదము ఖురాను కూడ చెప్పినది. గొప్పగొప్ప మానసిక శక్తులపేక్షించు వారు నెత్తి నేల మోపి తపస్సు చేయుదురు. అనఁగా భూమిలోని విద్యుచ్ఛక్తి తనలో నొప్పి అనఁగా అనాహత చక్ర మాకర్షించునని భావము.

ధర్మము

సూర్యుఁడు చంద్రుఁడు భూమి నక్షత్రములు సముద్రము మున్నగు చరాచరములు మన యుపదేశ మంత్రమునే జపించుచున్నారు. వారును మీవలెనే తరించుటకు తపస్సు చేయుచున్నారు. ఆ తపస్సు మీ తపస్సులో వినఁగలరు.

ఉపదేశ మంత్రముయొక్క అర్థము "జ్యోతిస్వరూపమైన నీశ్వరు నెట్టయెదుట నాత్మాకృతి సాక్షాత్కరించుట కాహూయమానము" అంతర్లీన మైన సంకల్పమని యెఱుఁగవలయును.

దీక్ష

ఈ దీక్షకే సాధనమని పేరు ఈ సాధన వాచామగోచరమైన యీశ్వరుఁడు వాని సృష్టియొక్క రహస్యమను నిమపపెట్టైకుఁ దాళము

వంటిది అట్టి తాళముతో విప్పక గొడ్డళ్ళతోఁ గొట్టినట్లు కబుర్లు ధ్వనులకేగాని క్రియల కక్కరకు రావు.

ఇట్టి యీ సాధనలో సంపూర్ణస్థాన మలంకరించినవారు శ్రీ మహమ్మద్ రసూల్ ప్రవక్త. పూర్వము శ్రీకృష్ణులు మహమ్మద్ వారు "మేరాజ్" అనుపేరను శ్రీకృష్ణులు విభూతియోగమను (భగవద్గీతలో పదియవ అధ్యాయము) పేరను తమతమ సాధనలను విశదీకరించిరి. ఇవే సాధనతత్వములోని పరమ నిగూఢములగు సూచనములు కాని సూత్రభాష్యమువంటి మహాతత్వగ్రంధము రచించిన శంకరస్వామి కూడ విభూతియోగమన నేమో గ్రహించలేకపోయెను. కాని రామతీర్థుని నిర్యాణము అనఁగా నాతఁడు దేవుఁడని భూమిని వాయువును అగ్నిని ఆకాశమును అహస్సును ఉషస్సులు కౌగిలించుకొనఁబోవుచుండెడివాఁడు తుదకు ఆపస్సులపై ప్రేమ పట్టలేక కౌగలించుకొనబోయి గంగలోఁబడి చనిపోయెను. దీనినిఁబట్టి యాతఁడొకింత యెఱుంగునేమో యని తోఁచెడిని, గీతలోని అసలున్న మర్మమే విభూతి యోగము. తక్కినవి వట్టితుక్కు ఏమందురా శ్రీకృష్ణుఁడదే సాధన చేసిచేసి అనగా ప్రపంచములోని ఘనాఘన పదార్థములు నేనేయని సాధన చేసిచేసి మహాఘనుఁడై అర్జునునకుఁ విశ్వరూప సందర్శనమను పేర త్రిలోకములు జూపగలిగెను. ఇది గీతలో 11 వ యధ్యాయము విభూతి 10 వ యధ్యాయము అనఁగ ఒకటి సాధన (Practice) రెండవది (Display) ప్రదర్శనము కావున విభూతియోగము శ్రీకృష్ణుని మహాత్మ్యవిశేషములే కావు. సాధన విశేషములు. అదేదారి యిది యెవరును ఎఱుంగఁజాలకున్నారు. కాని మహమ్మదువారి "మేరాజ్" గ్రహించినవారు కొందఱున్నారు. కావుననే మహమ్మదీయ తాపసులు అత్యద్భుత మహాశక్తులు తృణప్రాయముగా సాధించి చూపఁగల్గుచున్నారు.

మేరాజ్

క్రీస్తుశకము 622 వ సంవత్సర ప్రాంతమున నొకనాటి రాత్రి మహమ్మద్ వారు ఆకాశ సోపానమెక్కి వెళ్ళి యీశ్వరుని చూచి మాటలాడివచ్చి నేనీశ్వరుఁడనై యీశ్వరునిఁ జూచినాను. "అల్‌రాయ తెౘరబ్బి బెరబ్బీ" అని చెప్పిరి. ఆ ప్రయాణములోని విశేషములు విభూతియోగములోని భావములనే యనుకరించుచున్నవి. అనఁగా నివే పరమార్థ ద్యోతకమైన మోక్షసామ్రాజ్య సిద్ధికిఁ బ్రధాన రంగము.

ఇది తెలియనివారు మహమ్మదువారిది ఆకాశయానము శ్రీకృష్ణుని విభూతియాకాశ పంచాంగమనుచున్నారు. కొందఱివి ఆధ్యాత్మికములను చున్నారు. అట్లనుట సరికాదు. ఇది కేవలము చరిత్రాత్మకమైన ముఖ్యోదంతములు వాస్తవములు భావమాత్రములుగావు.

మఱియు నీ "సభ" అనాదిసిద్ధమైనది. సూర్య చంద్రులతోఁ బుట్టినది తిరిగి సూర్యచంద్రులతో ముగియఁగలదు.

దీనికి మూలపురుషుఁడీశ్వరుఁడు అవతారులందఱు ప్రచారకులు. ఋషులు జిజ్ఞాసువులు. ఒక శాఖ శ్రీకృష్ణాది దశావతారములలోను ఒక శాఖ మోసే మహమ్మదువారిలోను వచ్చినది. మొదటిశాఖ కల్క్యవతారి తోను రెండవ శాఖ "మహదీ" తోను వికాశమునకు రానున్నదని శ్రీశ్రీ అఖైలలీషా గురుస్వాములవారు ఏతచ్ఛిద్ధాంతములు కల్కి భాగవతము, ఇల్మసైర్ అను రెండు దివ్యగ్రంథములు వ్రాసి యందు ఈ సభా ప్రాతిపదికాది ముముక్షధర్మములు సవిస్తరముఁగ వ్రాసియున్నారు.

ప్రార్థన

౧

సకలాంతర్యామివై సకల భూతములందు లయమై సకలవస్తు స్వరూప సాక్షాత్కారముచేత నీ నిజరూపము లోకమునకు వెల్లడించు నీ వినిర్మల దివ్య తేజోవిరాజిత మహామహనీయ మార్తాండ మండలము మా వైపు మరలించి మా చిరకూర్చిత పూర్వకర్మ మలీమసములను చీకటిని బరిమార్చి స్వచ్ఛమును కళంకరహితంబును మిక్కిలి పవిత్రీభూతమును నైన నీ విజ్ఞానము నీ నిజారాధనము నీ ప్రపత్తి మాకు ప్రత్యూషము ప్రసాదించుము స్వామి. మేము పామరులము, దీనులము, తెలివిలేనివారము - నీ అపార పారావార సదృశమైన దయావృష్టి మాపై కురిపి మమ్మ నీ వైపు మరలించి మా దృక్కులను కేంద్రీకరించి మాకెప్పటికిని కరిగిపోవని నీ భాగ్యమును లక్ష్యమును, నీ నిష్ఠను, నీ ధ్యానమును, ఏకాగ్రతను ప్రసాదించుము తండ్రీ మమ్మన్ని విధాల కాపాడుము రక్షించుము నిన్నే మేము శరణ్యము వేడుచున్నాము; నిన్నే మేము గతియని భావించుచున్నాము; స్వామి, ఈశ్వరా, తండ్రీ! కరుణించుము, నీకు నమస్సులు.

~~~~~

౨

ఓ స్వామీ! నీవు అనంతుడవు. అప్రతిహతుడవు. అతీంద్రియుడవు. ఆకాశాది పంచమహాభూతంబులను, సూర్యచంద్రాది నక్షత్రమండలములను, దిగ్దిగంత బ్రహ్మాండభాండంబులను, సచరాచర భూతకోటిని, సృష్టించి మహాపదార్థములలో నిండి నిబిడీకృతమై, యన్నిటికి సాక్షివై నీవే ప్రకాశించుచున్నావు.

స్వామీ ! నీవు ఈశ్వరుడవు. సచ్చిదానంద స్వరూపుడవు. సగుణ నిర్గుణాత్మక పరబ్రహ్మ చైతన్య మహా తేజోవిరాజితుడవు. నిన్నె
~~~~~

రుంగుట కెవరికి సాధ్యంబుగాదు. ఎవరికి గోచరంబుగాదు. స్వామీ! నీయందీ యనంతాకాశంబును, ఈ చతుర్దశభువన బ్రహ్మాండ భూత కోటియు, రేయింబవళ్ళతో గూడిన కాలవాహినీ శతంబులును, దేవ దానవాది మర్త్యకోటియు, దివియును, అమృతంబును, ఆదిత్యుండును, ఆదిమధ్యాంతర లయంబగు శూన్యంబును, స్వరూపాత్మకమైన తేజస్సును, సాంధ్యాదిపరిభాత భాసుర పరమ, మహామహిమా పదార్థంబులును, యోగవిజ్ఞానాది యజ్ఞపురుష స్వరూపంబులును, అగ్నియు, అపస్సును. వాయువాది సూక్ష్మాతిసూక్ష్మత్రసరేణు సముదాయంబును సర్వంబును, అణగి మణగి నిగూఢమైన నీయందు రూఢమగుచున్నవి తండ్రీ! జగజ్జ్యోతి స్వరూపుడవైన నీవే, సమస్త భూతజాలముల యందు కేవల మంతర్లీనమై, అభూత భావిభావద్యోతకమై, అమలమై కలుషాపహమై సావరజంగ మాత్మకమై, మాయందు ప్రవేశించుము తండ్రీ! మాకు నీ నిజరూపము, నీ యథార్థమైన వెలుగు, నీ యగాధమైన సత్యము, నీ పరతత్వము, నీ యసంగతమైన, దేదీప్యమాన మానితమైన తేజస్సు, సాక్షాత్కరింపుము స్వామీ! సదసత్పదార్థముల కవ్వలై, మాయ కతీతమై బ్రహ్మాండాది భువన విరాజమానమైన నీ తేజస్సు, నీ నిష్కళంకమైన, నిరీహమైన, నిష్ప్రతియోగికమైన, నీవిన్నాణము, నీ సోయగము, నెలయందు వెన్నెలయై, దిక్కులందు రూఢమై పాతాళంబుల దూరి-నభములపై కెగసి, అంతరాళముల భేదించి-పంచ భూతాత్మకమైన ప్రకృతిని దాటి చీకటిని గడచి-వెలుగులో వెలుగై-నభముపై నభమై-శూన్యములో గలిసి శూన్యమై శాంతిస్వరూపమున విరాజిల్లు నీవు నీ మహిమాస్పద సర్వశక్త్యాత్మక పవిత్ర తేజస్సు-ఆ వినిర్మల వికాస విశ్వరూపము-ఆ నిరీహ నిష్కళంక-నిరవద్య-నిష్ప్రతి యోగిక-నిరాలంబ నిత్య సత్యప్రత్యగభిన్న పరమాత్మ తత్వము-నీ అసదృశ అవాచ్య-అసామాన్య అనూనాధిక మహా గంభీరాకారము-

నీ పవిత్ర ప్రపుణ్య దివ్యగాత్రము - నీకళ్యాణ గుణగణ పరిభాభాసితము మా కెరింగింపుము తండ్రీ!

మృద్దారు శిలాపరివేష్టిత నామరూపాత్మక విశ్వ విశ్వంభరాచ్ఛిన్న అభిన్న ప్రతిపాదక ప్రకృతి కవ్వలనున్న నేకాకృతివగు నీవు సుజల జలనిధి వ్యామోహిత, తరంగమాలికాంతర్లీన ప్రణవైక సుధాగాన సము పాసనోపాసిత తుషారపరంపరలయందు నీవు; నిరలంకృత విభీత సంక్షుభిత నితాంత మహోపద్రవ పాతాళ నిమగ్నసోపాన పంక్తిలో నీవు; ధగద్ధగిత జాజ్వల్యమాన మహాభీభత్స భగ్నాగ్ని మండల మధ్యావకాశ ప్రభాపటల ప్రదేశ విహార విలాస లాలస విలసదసమాన ప్రళయ ఝంఝామారుతముల యందు నీవు; నిమీలిత ప్రసవ సువాసనావాసిత గంధవహ కదంబములపై నెక్కి తెక్కలల్లార్చి నేర్చిన గీతికా ప్రకాండము లాకాశావృత నిశాకన్యకా నీల నీరద సన్నిభ చేలాంచల ముల జారు దగ్ధ తమస్సముదాయము పటాపంచలు గావించు నుషాదేవి కర్ఘ్యమిచ్చు పక్షుల వాక్కులయందు నీవు; ఈశసూత్ర విరాట్వేషాది యక్షరాక్షస మరుదింద్రాగ్నివిష్ణు, భైరవ మైరాళమాది మహాఘోర ఘనదేవతలయందు నీవు; స్నిగ్ధ ధూళిధూసర సంమిళిత దిగంతవిశ్రాంత ధూమకేతు నిపాత ప్రచలిత ప్రమాణ పరికర పరంపరలయందు నీవు; నీవులేని నిలయము-నీవులేని స్థితి-నీవు లేని రక్షణలేదు.

నీ తలపై చుక్కలు తలంబ్రాలు జల్లుచున్నట్లున్నవి. మంద మలయమారుతములు వీవనలు విసరుచున్నట్లున్నవి. రేయింబవళ్ళు, సూర్యచంద్రులు హారతి పళ్లెములై నీరాజనము లిచ్చుచున్నట్లున్నవి. మేఘగరారావములను మృదంగములు కాలనాధుడు మీటుచుండ ప్రకృతి కన్యదిక్కుంభికుంభములపై నెక్కి గజ్జెలందెలు ఘళ్ళు, ఘళ్ళుమని మ్రోయ నాట్యపాటవము జూపుచు నీ నామము శ్రవణ శ్రావ్యముగ

నెలుగెత్తి ముక్తకంఠమున నుడువుచు మోళ్ళను చిగురింపజేయు చున్నది, ఆహా! మేము నీ సహజ సౌందర్యములోని యొక నెరసైన, నొక్క అణువైన, ఒక్కలేశమైన నెఱుగముగదా! చూడలేముగదా! వినలేము గదా! స్వామీ! నీ నెలవు, నీ నిజరూపము, నీ వినిర్మల విశాల విద్యా ప్రపంచ సౌభాగ్యము, నీ కాంతి, నీ ప్రతిభా పరిపుణ్య లావణ్య మహావా రాశి, నీ ధామము, నీ నియుక్త నికేతనము, నీ ఋజుమార్గము మా కగుపర్చుము స్వామీ! నీవు మా అజ్ఞానాంధకార విరచిత కలుషజాలము లకు కర్మసాక్షివై, నానావిధ కోప తాప తమో మలీమస మహా సము ద్రము దాటించు నావవై, కర్ణధారుడవై ఎడతెగని తాపత్రయ దురంత దుఃఖ ముఖ దురుద్యోగ నికాయములను రూపుమాపు సిద్ధాంజనమువై, బాసటవై, బంధువై, ఆప్తుడవై, అన్నివిధాల తోడ్పడుము తండ్రీ!

మేము సంసార మహా గాఢాంధకార మాయార్ణవంబున మునిగి, విగళితమై, పతితమై, గమ్యమాన మనస్సంధానులమై, నిరవకాశ నితాంత తమస్సంస్మృతిని బడి, దారి గానలేక నీ కరుణకై నీ కటాక్ష వీక్షణములకై వేచి, నీకై దోసిలొగ్గి నీ యాశీస్సును గోరి పడియున్న, నిరీక్షించుచున్న మమ్ము. మా సంతతిని కాపాడుము, తండ్రీ! నీవు కరుణాళువు, దయాళువు, దీనరక్షకుడవు, దేవాదిదేవుడవు స్వామీ! నీవే మాకు దిక్కు నీవే మా శరణ్యము, నీవే మాకు జీవిత సర్వస్వము. నీకు మా నమస్సు లగును గాక! రక్షింపు తండ్రీ!

ఈశ్వరుఁడు

తే. గీ.

అవని సృజియించినట్టి వి • శ్వాత్మకుండు
మానవులకన్ని ఎడల తో • డ్పడెడువాఁడు
ఊహలకు నందనట్టి మ • హోన్నతుండు
ఈశ్వరుఁడు మాకు నెప్పుడు • హితము గూర్చు.

తే. గీ.

పంచభూతంబు లెవ్వాని • వాసగృహము
పరగ నక్షత్రలోక మె • వ్వాని పథము
భానుచంద్రు లెవ్వనియాజ్ఞ • బాయకుంద్రు
అతని నీశ్వరు సేవింతు • ననవరతము.

తే. గీ.

రాత్రియందున నెలవెల్గు • గ్రోలజేసి
పగటి యందున భానుని • పంపి యెల్ల
జంతు జాలంబులను గాచు • సర్వమయుఁడు
నీశ్వరుఁడు మాకు దోడ్పడు • విశ్వమందు.

తే. గీ.

ఆకు పచ్చని కొమ్మకు • నందమైన
నెఱ్ఱని సుమంబు కల్పించు • నేర్మికాఁడు
శుక్తిగర్భాన ముత్యాలు • జొనుపు నట్టి
ఈశ్వరుండిచ్చు మాకు న • భీష్టసిద్ధి.

నమస్తే! నమస్తే! నమః

సాధన పథము

కృతి

శా. శ్రీ యాఖైలలీషా గురూత్తముని సం
సేవించు విద్యాపరీక్షా
ప్రాయంబైన వెలుంగు నింగిత ముషః
ప్రాభాత సంధ్యాతమో
ధ్యేయం బైన నిశాకవాటముల హృ
ద్ధ్వాంతంబుతోఁబాటు పోఁ
ద్రోయం జాలు తదీయ తేజ మొదనెం
తో వేట్క నర్పించెదన్.

పీఠిక

ఈ సాధనపథము పరమపవిత్రమగు యోగగ్రంథము. ఇందనేక ధర్మరహస్యములు క్రోడీకరింపఁబడి గొప్ప విశ్వప్రపంచమువలె వెలయుచున్నది.

సంసారసాగర నిమగ్నమానమానసులై దరిగానలేని వారలకిది యొక దివ్యనౌక. దీనివలనఁ గృతార్థులు కానివారుండరు.

సహజముగా జ్ఞానవిద్య అప్రబోధముగను, ఊహాజన్యముగను అగమ్యగోచరముగను నుండును. కాని అది మానవ జీవితమునకుఁ బ్రధానమైన నమృత సరస్సున కెక్కిపోవు దివ్యసోపానపంక్తిగా నెఱుంగక తప్పదు.

ఝంఝూమారుతము లరణ్యమహామహీరుహముల నెల్ల నొక్క త్రుటిలో వేళ్ళనుండి పెకలింపఁగలిగినను మహీధరముల నొంప నెట్లు సాధ్యముకాదో అట్లే ప్రకృతిందగిలిన వారి హేతువాద విషవాతావరణము భక్తుల హృదయములు భేదింపఁజాలదు, అదేతత్వము. అట్టి పరిపూర్ణ నిర్గుణాద్వితీయ మహామహితమైన తేజః ప్రపంచమునకుఁ దీసుకొనిపోవుదారినిఁ బ్రతివ్యక్తికగుపర్చునదే యీ సాధనపథము.

ఇది మిగుల చిన్నదై తోఁచినను ప్రతిసంగతి చక్కఁగాఁ జదివి మనస్సునకుఁ బట్టించినచో వేలకొలఁది గ్రంథములు చదివినట్లగును.

ఇందు మంత్రములున్నవిగావున దీనిని శుచిగానున్నప్పుడే ముట్ట వలయును. మన దీక్షలోని "సభ" వారికిఁ దప్ప నితరుల కిది యియ్య రాదు. ఇందలి మంత్రములు గురుముఖతః విని యుపాసింపవలయును.

అవి మానసిక సుస్థిరవిశ్వాసము అచంచలమగు లక్ష్యాదికమువలన సిద్ధిని బొందును. ఇవి మానసికములగు మహామంత్రములు. కావున పిచ్చుకపై చంద్రాయుధమువలె స్వల్పములపై ప్రయోగింపఁదగదు. ప్రయోగించు నగత్యము వచ్చునప్పుడు వానిని నాహూయమానము సేయవలయును లేనియెడల ఫలమియ్యదు. ఉపాసనప్రారంభమున కర్మవలె జిజ్ఞాసువులకు కావలసియేయుండును.

ది. 10-2-1928 సం॥ మాతండ్రిగారగు శ్రీశ్రీ మొహియద్దీన్ బాద్షాగురువర్యులు నిర్వాణ మలంకరించిన యనంతరమా ప్రబోధపీఠమునకు నే నాహూయమానుఁడనై శిష్యకోటి నప్పుడప్పుడు సేయు ప్రసంగములాలకించి యివి గ్రంథస్థము సేయుఁడని వారుకోర నొక వారము దినాలలో వ్రాసి ది. 12 జూన్ 1929 సం॥ తేదిని ముగించితిని.

ఇట్లు

ఉమర్ ఆలీషా కవి

—✵—

సాధన పథము

మొదటి ప్రకరణము

—* సాధన *—

సాధన వేదాంత తత్వప్రతిపాదకంబగు బ్రహ్మజ్ఞాన సంపాదనార్థ మనుసరించు నాత్మ జిజ్ఞాసయని యెఱుంగవలయును. వేదాంత మనఁగా జీవేశ్వరాన్యోన్య స్వరూప నిష్పత్తినిఁ గావించు యౌగిక విద్య. ఇది యుపనిషత్తులవల్లను "సూఫి" గ్రంథాలవల్లను విశేషముగాఁ దెలియు నందురు కాని యీ విద్య అఱువదినాలుగు విద్యలవలె శాస్త్రముల వలనఁ దెలియవలసిన దాని కన్న ననుభవమువలననే చాలవఱకుఁ దెలియుచున్నది.

ఇది యొక కాలమునకుగాని ఖండమునకుగాని జాతికిఁగాని చెందినది గాక సూర్యుని వెలుతురువలెను, మేఘమాలలోని జలకణములవలెను. వెన్నెలలోని తరళ తర ప్రశాంత సుధాసేచనమువలెను, నెల్లర నొక్క తీరున నొక్క తెఱవునఁ జరితార్థము సేయవలసినదే కాని యెవరికిని కాణాచికాదు. ఎవరికిని యుంకువయై వారితో సమసిపోవలసినదికాదు. ఇది యిహపరతారకమైనది. ఇందు రహస్యము గాని దురవగాహమగు విషయముగాని లేదు. శ్రవణమాత్రమున ఆలోకనమాత్రమున నెల్లరకుతెలియ వలసినదే. నెల్లరు తరించవలసినదే. దీనికై వేరుగ నెట్టియగచాటులును పడనక్కఱలేదు. ఇది మిక్కిలి సులభము, సుకరము. గతానుగతికముగా బ్రహ్మవిద్య దుర్లభమని లోకప్రతీతి యుండుటచేఁ గాబోలును ప్రజలు విశేషముగఁ బ్రయత్నించకున్నారు. కాని యిది చాల పొరపాటు. భగవద్విషయైక సాధనసంపత్తి ప్రతిదియు క్షణకాలమున సాధ్యమై గొప్ప పరివర్తనమున కాస్పద మగుచున్నది. అంతయేకాని యేవో యపురూపాధికారము లనఁగా సాధనచతుష్టయాధికము లుండవలయునను ప్రసంగము లేదు. పంచదార తియ్యగా నున్నదనుటకుఁ దనకు గల నాలుక చాలును. క్రొత్త నాలుక అనగత్యము. వీణాది గ్రామఫోను గానములు వినుటకుఁ

దనకుఁగల చెవులు చాలును. క్రొత్తచెవు లనగత్యము. ఇట్లే ప్రకృతిలో సౌందర్యము, ముళ్ళలోని గులాబిపువ్వు, రాళ్ళలోని రత్నములు, చూచుటకే కన్నులే చాలును. క్రొత్త కన్ను లనగత్యము. కావున నీశ్వరు (ఆత్మను) పొందుటకు జిజ్ఞాసయే చాలును.

శ్రుతి "ఏనాశ్రుతం శ్రుతం.
భవత్యమతం మతం.
విజ్ఞాతం విజ్ఞాతం"

అని పై యర్థమునే చెప్పుచున్నది.

ఈశ్వరత్వమును బడయని వ్యక్తియొక్క జన్మము మిగుల దూష్యము బోధకునియందు కేవలము బాధ్యత మోసియున్నది. గురువు శిష్యునకు నిజమైన ఈశ్వర (ఆత్మ) సాక్షాత్కారము గావింపవలయును. నీ కర్తృత లేకపోవుటచేత నీవు చూడఁజాలవని చెప్పుట సమంజసముగాదు.

ఓ గురూ! నీకు శక్తియున్న నీ శిష్యున కీశ్వరు (ఆత్మ) ని జూపించుము. చూచువాని శక్తికొలఁది తరించును.

సముద్రము చూపించుము. పాత్రకొలఁది ముంచుకొనును. నీవు ఎండమావులను చూపి ముంచుకోలేకపోయినావని తెగనాడుట చాలదోషము.

మేఘము వర్షించును. భూమియొక్క సారమునుబట్టి సస్యములు ఫలించును. నీరు కురియనిదే భూమి మంచిది కాదనుట సముచితముకాదు. అట్లే నీవు ఆత్మస్వరూపము జిజ్ఞాసువులకు విస్పష్టముగాఁ జెప్పుము చెప్పక తెలియలేరని తప్పుడు మాటలాడకుము. చెప్పినను తెలియకున్న వారి లోటుగాని నీ తప్పేమియు లేదు. నీ విధిని నీవు నిర్వర్తించుకొనుము.

భ్రమరము కీటకమును దెచ్చి తనవలెఁ జేయును. అక్కడ భ్రమరముయొక్క శక్తియేగాని కీటకము నావలె కాలేకపోయినదని కీటకముపై నెపము మోపదు.

అట్లే శిష్యుని గురువు హరిస్వరూపము సేయవలయును గాని కాలేదని సాకులు బలుకరాదు. హేమవిద్యను నేర్చినవాఁడే యినుమును బంగారము సేయును గాని మాటలను నేర్చినవాఁ డేసేయలేఁడు. బ్రహ్మజ్ఞానమునకు మాటలుడుగుటయే లెస్స శ్రుతులలో "అవచనేన ప్రోవాచ" అని ఖురానులో "సుమ్ముౕన్ బుక్కామున్" అని వినఁబడుచున్నది.

ఒక్కమాటలో ఒక్క చూపులో ఒక్క క్షణములో మానవుఁడు ఈశ్వరత్వమును పొందును. బోధకునియందు శక్తియున్న శిష్యున కన్నియు కరతలామలకములే బోధకుఁడే భ్రాంతుఁడై యున్న నికశిష్యున కధోగతియే కావున తెలియని యర్థము బోధసేయుటకంటె మహాపాతక మింకొకటి యుండదు.

మఱియును భక్తుఁడును ఏ బోధకునియందు భక్తి కుదురునో యాతని మార్గమును శిరసావహించి నడువవలయునేకాని, క్రొత్త క్రొత్త మహత్తులు చూపలేదేమని యడుగరాదు. మహత్తులకు బూర్వము గౌరవ ముండెడిది, ఇప్పుడు పాశ్చాత్యులు పైసాకు పెక్కు మహాత్మ్యము లంగడిని విక్రయించుచున్నారు. చూడుఁడు గ్రామఫోనను కట్టిపెట్టె. రేడియోయను తంతిచే వెలలేని దివ్యగానములు దశదిశలనుండి కేంద్రీకరించి పాడించి ప్రపంచమును చక్కెరచే నింపివేయుచున్నారు. పెద్ద పెద్ద దుర్గము లరక్షలలో కరిగి వాయువుగా మార్చి కావలసినచోట అణువులుగా వర్షింపఁజేసి తిరిగి ఆసౌధమందు నిర్మించునట్లు చేయుచున్న యీ దినాలలో నేలవిడిచి మూరెడు పైకి లేచుట గదిలోపెట్టి తాళమువేసిన సూక్ష్మరూపమునఁ పైకివచ్చుట మున్నగునవి హనుమంతుని యెదుట కుప్పిగంతులవలె రసాభాసముగా నుండును.

పురములు విడిచి యడవులఁబట్టి పర్ణాంబువుల భక్షించి శుష్కోపవాసములఁజేసి నేలకు నెత్తిరాసి నేర్చుకొను దూరదృష్టి దూరశ్రవణము, నేఁడు కడుపునిండ మాంసాది క్రొవ్వు పదార్థములు మెక్కి సిగరెట్లు

కాల్చుచు మెస్మరిజము చేయు ఇంగిలీషు ఫరంగి - కుషను చైరులోఁ గూర్చుండి చేయుచున్నాఁడు. ఇంక నీ గారడీల కిది కాలముగాదు.

ఎప్పుడైన బ్రహ్మజిజ్ఞాస జీవన్ముక్తిచే బడయుటలోనె చరితార్థమున్నది తదితరము లన్నియు వ్యర్థములు. భ్రాంతి మాత్రములు ఇట్లే.

"నయోగేన నసాంఖ్యేన కర్మణానో నవిద్యయా
బ్రహ్మాత్మైకత్వ బోధేన మోక్షస్సిద్యతి నాన్యథా"

అనఁగా యోగాది కర్మములు నిష్ప్రయోజనములని బ్రహ్మబోధచేతనే మోక్షసిద్ధి గలుగుచున్నదని - శంకరుఁడు.

వేదాంతము

వేదాంత శాస్త్రములయందలి ప్రతి విషయమును గ్రాహ్యమే కాని అందలి పేర్లు కొన్ని పారిభాషికములు కొన్ని సాంకేతికములు. కావున వాని భావమునే గ్రహింపవలయును గాని పదములయొక్క అర్థములు కావు. అనఁగా షట్చక్రములని నప్పుడవి బండిచక్రములవలె లేవు. ఇందు మొదటిది ఆధారమను చక్రము. ఇది మూలస్థానమున నుండును. దీనికి వ. శ. ష. స. అను నాలుగక్షరములు నాలుగు రేకులుగా నేర్పడి కమలాకృతినిఁ బొంది విఘ్నేశ్వరునకు నివాసమై యున్నదని చెప్పుదురు. ఇట్లే తక్కినవియు వర్ణింపఁబడినవికాని మత్తుమందిచ్చి ఆయాస్థలములు కోసి చూచిన నందేమియు గాన్పించవు ఆ యక్షరము లేలిపియో అందున్న వినాయకుఁ డెవరో యీ గజవదను డెట్టివాఁడో చక్రమేమిటో ఆ విషయమే మృగ్యమై యుండును. కావున వాని నిజభావములు తెలిసికొనవలయునేగాని శబ్దార్థములపై వేదాంతములు తెలియఁబడవు. మఱియు జ్ఞానం ప్రచ్ఛుతి సమ్మతం అని॥

"అవాఙ్మనస గమ్యం తం శ్రుతీర్బోధ యితుం సదా" అని విద్యా రణ్యుఁడు "వేదాంతో నామ ఉపనిషత్ప్రమాణం తదుపకారిణీ శారీరక సూత్రాదీనిచ" అను

నిర్వచనములు వేదాంతమునకు నుపనిషత్తులు శారీరక సూత్రములే ప్రమాణము లని చెప్పుచుండఁగా వేదబాహ్యములైన పౌరాణిక దేవతలగు శివవిష్ణు విఘ్నేశ్వరాది దేవతా సమాయుక్తమైన చక్రములు నాడులు, సాంఖ్యతారకా మనస్కము లనునవి యెన్నియో యిటీవల గల్పించఁబడి నట్లు తోఁచుచున్నది. ఇట్టివెన్నియో గ్రంథములగుపడుచున్నవి కాని విషయ మొక్కటే యెన్నిపొత్తములు చదివినను అవే మాటలు. అవే భావములు. అవే పర్యాయ పదములు పుస్తకమునకు అది మాత్రము క్రొత్త పేరు క్రొత్త పాత్ర ప్రాఁత పులుసు అనునట్లుండును.

మఱియు పూర్వము "మోసే కాలమున" సామరి యను నొకఁడొక దర్శన గ్రంథమువ్రాసి అందు తనను దేవుఁనిగాఁ బొగడుకొని అది కార డవినొక బాడిదచెట్టు దొలిచి యందుంచినాఁడు. ఆ చెట్టు కొన్నాళ్ళ కతుకు కొనిపోయినది. ఆచెట్టునొద్ద తనయింటఁ బుట్టిన ఆవుదూడకు మేతవేయుచు నలవాటుచేసియుంచెను. దూడ కన్నిత్రాడు విప్పిన తోడనే యా కారడవి లోని బాడిదచెట్టు నొద్దకుఁబోయి నిలిచెడిది. ఇట్లుండఁగా "ఈజిప్టు" లోని ప్రజల నందఱను పిలిచి నేనీశ్వరావతారమును నాతోఁ బశు పక్షి వృక్ష జాలములు మాట్లాడును. మీకేయుదంతము కావలసినను నేనాదర్శప్రాయుఁ డనై యుందును. నాకు మీరందఱు శిష్యులై యుండవలయునని నిర్బం ధించెను. వారు సరే! మీరేమైన నట్టి నిదర్శనములు మహత్తుచూపగలరా! యని ప్రశ్నించిరి. సామరి గోశాలకుఁబోయి ప్రజలారా మీరు నన్ను నమ్మకున్నారు నన్నీ పశ్వాది తిరియగ్జంతువులు నమ్మినవి నాధర్మము భూగర్భముకూడ వ్రక్కలించుకొనిపోయి అణువులందుగూడ మూర్తీ

భవించి విలసిల్లుచున్నది. చూడుడు రండు. అని తనలేగదూడ కన్నిత్రాడు విప్పెను. అది పూర్వపరిచయమునఁ దిన్నగాఁ గారడవిలోని బాడిదచెట్టు నొద్దకుఁబోయి నిలిచినది.

సామరి—ఓ ప్రజలారా! యీ దూడ చూపించిన యీచెట్టు తనలో నాయవతారమును గూర్చిన మహాగ్రంథమున్నదని చెప్పుచున్నది అని చెప్పెను. ప్రజలు ఆ చెట్టును వ్రయ్యలు చేసిరి. అందుతాను వెనుక దాఁచిన పొత్తము బయలుపడినది. ప్రజలు మిక్కిలి యాశ్చర్యచకిత మానసులై సామరిని సర్వేశ్వరునిగాఁ బూజింప నారంభించిరి. అని బైబిలులోఁ గలదు.

ఇట్లే అనేకులు బంగారము సేయుదుమని దేవునిఁ జూపెదమని మహామోసము లొనరించెదరు. ఏ మోసము చేసినను మానవుఁడు కూడఁ దీసుకొనఁగలఁడు. కాని పరమార్థమున కడ్డుదూరువారి మోసము నతిక్రమింపఁజాలఁడుగదా. అది జన్మాంతరమునఁగాని తెలియదు. కావునఁ దప్పు బోధలు సేయువారు శిష్యులను లోకాంతరమున లొట్టియలై మోయ వలసివచ్చినని మా పితామహులు "కహనెషావలి" గారు నుడువుచుండిరి. కావున బ్రహ్మజిజ్ఞాసువులకు దురూహ్యమైన పరతత్వ విషయము ఎటుల దృష్టి గోచరమగునో యేరీతి నది యనుభవమునకు వచ్చునో యేతీరునఁ దృప్తి యాపాదించునో యెటుల జీవన్ముక్తిఁ గలుగునో అది సులభమైన చక్కనిదారి యేర్పరచి ఈతఁరానివాని కీతఁనేర్పి నీళ్ళవలని భయము మాన్పినట్లు భవభయంబులు బ్రహ్మజ్ఞాన సంపత్తిచేఁబాపి జన్మబంధంబుల బాఱఁద్రోలవలయును లేనిచో శుష్కమైన వాక్యాభాస యుక్త్యాభాసముల వలనఁ బ్రయోజనము లేదు.

మేము పెక్కు వేదాంతులయొద్దకు, శుఫీలయొద్దకుఁబోయి ప్రశ్నించితిమి. వారలేనాదమునో యేచిత్కళనో యేయుపాసననో యాశ్రయించి యున్నారు. ఇది జీవన్ముక్తి యగునా? యని యడుగ తలవాంచి విన్నఁ

బోయినవారును ఏమో తెలియదనువారును, కొందఱు కన్నుల నీరు నించిన వారినిఁ గూడ నేనెఱుంగుదును. సెంట్రలిండియా నాగపూరులో సుప్రసిద్ధ భక్తుఁడైన తాజుద్దీన్‌గారివంటి వారును నిట్లే యున్నట్లు 1923 జూన్ 8వ తేదినాటి వారి ప్రసంగము వలన దెలిసినది. ఇట్లే పూర్వము వ్యాసుఁడు "వ్యాపి.... .... దోషత్రయం మత్కృతం" అని 6, విద్యలు నేర్చి నే నెవఁడనో తెలియనైతినని "బూఅలీ" యును విలపించిరి.

నాస్తికులలోఁగూడ నెందఱో గొప్పమహనీయులున్నారు. పూర్వము కపిలుఁడు, చార్వాకమతస్థాపకుఁడైన విరోచనుఁడు. పాశ్చాత్యులలో ఎపిక్యూరసు, (గ్రీసు) ఫిగాల్టు. ల్రైబను, బైరన్, అర్జన్, హాప్సు. నైగను, మహమ్మదీయులలో ఉమర్‌ఖయాము, మున్నగు వారు నిరీశ్వరులైనను పాపము లేమియు చేయలేదు.

వీరిదొక విపరీతసిద్ధాంతము, చక్కని యుపమానములతో హృదయమును గ్రుచ్చుకొనిపోవు భావనైరశ్యములను సూచించు తత్వస్వరూపమును ప్రతిపాదించెదరు. ఆహా! అది నిన్ను నెంతటి పాషాణ హృదయమైనను గిరగిర తిరిగి కరిగి నీరై నీరు పల్లమునకుఁ బ్రవహించుమాట్కి వారి మతమే సత్యమని అయాచితముగాఁ జెప్పసాహసించును. ఆ నాస్తికుల భావములు యుక్తులచేఁ ఖండింపఁబడక సురాపానము నందలి నిషావలెఁ బరిభ్రాంతులను సేయక మానవు. సూదంటురాయివలె నాకర్షింపక మానవు, కావున ఆస్తికులని వినుటగూడ నిషేధమని వ్రాసినారు, కాని మాకా పట్టుదల లేదు. ఎల్ల విషయములు విని సమన్వయము చేసికొని తాను తరించు దివ్యపథమ బాధకముగాఁ జేయుటయే మా పరిభాషాశయము.

నా స్తి క వా ద ము

స్వర్గమునుండి దిగువారును చచ్చి చూచుచుండఁగనే నరకమునకుఁ బోవువారును నుండరు. ఎల్లరు తల్లిగర్భమునుండి పుట్టి స్మశానమునకుఁ బోవువారే. ఇందొకటి యాది రెండవది యంతము.

మఱియు ప్రమాణానేక బహువిధా దర్శములతో నంగీకరించిన మతము దాని యందలి శౌచశీలములు విశ్వాసము భక్తి, న్యాయము, ధర్మము మున్నగునవన్నియు నిరర్థకములు. బ్రతికెడు రెండుదినాలు హాయిగా బ్రతుకుటకివి ప్రతిబంధకములు బాధాకరములు.

ప్రతి నరుఁడును తన పురోభివృద్ధిని లాభమును ఇష్టసిద్ధినిఁ గలిగించు సావకాశము లెట్టివైనను సరే నిరాక్షేపముగాఁ జేసికొని పండు నలిచి తినునట్లు నిరాఘాటముగా తన సంకేతస్థానముఁ బడయవలయును.

ఉదారత చతురతచేఁ బూసలోని దారమువలె నెల్లర హృదయమునఁ బ్రవేశింపవలయును. పెటుకుఁదనము దుస్వభావము అసమర్థులకార్యములు.

ఆకాశమునందు మేఘములు నెచ్చటెచ్చట నుండియో గాలి ప్రోగు జేసికొని వచ్చి వర్షింపజేసినట్లు కాలము మానవజీవితములో నెన్నియో మంచిమంచి తరుణములు లాభములు గూర్చు సందర్భము లాకస్మికముగాఁ దెచ్చిపెట్టుచుండును. అట్టి యవకాశములు జారవిడువక ప్రయోజనకరము నగునట్లు తాను తనవారు ననుభవింపవలయును. ఇంతకుమించిన పరమార్థమింకొకటి కలదనుట గొప్ప పొరపాటు. తపస్సులు, పూజలు, డాంబికుల హడావిడి తప్ప అందేమియును విశేషములేదు.

ప్రత్యక్షములైన వైహికవిషయభోగేచ్ఛలు విసర్జించుటయు మిథ్యాభూతములైన ఆముష్మికములకై ప్రాకులాడి కలదినంబులు తేరఁగ జారవిడుచు మూర్ఖుడు మూర్ఖుఁడుగాని కేవల మూర్ఖుఁడు మూర్ఖుఁడుగాఁడు. వాఁడు నీళ్ళు వదలి యెండ మావులకై పరువెత్తు మృగప్రాయుఁడు.

ఈశ్వరుండు సచ్చిదానందస్వరూపుఁ డని సర్వజ్ఞుఁడని చెప్పు తప్పుడు మాటలు పిల్లలు బొమ్మలకు పెట్టు పేర్లవంటివి. ఇట్టివి నమ్మువారి యజ్ఞానమునకు వగచి వారి కుతర్కము సాందనము విని జాలిపడవలయును లేదా? నవ్వి మిన్నకుండవలయును.

ఆస్తికులగు మతబోధకులనిన గొప్ప మోసగాండ్రు లేదా గొప్ప భ్రాంతులు. మతము పేరిట నెందఱినో తమవంటి భ్రాంతులను తయారు చేయుచున్నారు. ఆహా! యెంతవెఱ్ఱి యెక్కడి భగవంతుడు, ఏమిపూజ యేమి నైవేద్యము అతడొక మానవునివలెనున్నాడని మానవుడూహించిన పశువు పశువువలె నున్నాడని యూహించును. ఈభావాంతర్వర్తియైన భగవద్భ్రాంతి మొదలంట హేతువాదములపైని అనుమానప్రమాణములపైని, పనికిమాలిన కట్టుకథలపైని మోసియున్నది. ఆ యీశ్వరునిఁ జూచినవారులేరు. చూడగలవస్తువుకాదని వారేయందురు.

ఇంకఁ గలఁడనుటకు మూర్ఖమతావేశమే సాధనము. అదైనను మిక్కిలి నిస్సారమైన నమ్మిక చూడుఁడు. అంతాయీశ్వరుఁడని వారందఱు సరే జగమంతయు నీశ్వరుఁడైనయెడల మానవుఁ డందులోని యొకపురుగు ఈ పురుగునకా యీశ్వరునివలన నేమి ప్రయోజనము.

ఎవరో ఒకదైవ మున్నాఁడనుట నిష్ప్రయోజనమే కాక అది హృదయ శల్యమై వేధించుచుండును.

ఇంక త్యాగము దానము వైరాగ్యము సుఖానుభవపరిత్యాగము జ్ఞానము, ఆత్మసమర్పణము ఇవి యవలంబించమనుట ఆకొన్న వానికి నుపవాసముండుమని చెప్పుటవంటిది. దయ అనుదాని కర్థము లేదు. త్రాగెడు నీళ్ళు పీల్చెడు గాలియందును పురుగులున్నవి, ఇంక దానమందురా అదియును స్వార్థమే ఒక కుష్ఠురోగి కొకకాని దానమిచ్చెనన్న నాతనిఁ జూడ మనస్సొప్పక వెంటనే పంపివేయుటని యర్థము తక్కినవియుఁ నిట్టివే.

మానవుఁడన్నిటి కంటె పైభాగమున నున్నవాఁడు. ఏదోయొక మత సంప్రదాయము ననుసరించి చెప్పుకొన్న మాటలతోనే తత్వమంతయు ముగిసిపోలేదు. మిన్నులురాలిపడినట్లుగుపడినను పైనప్రదేశము లేదనరాదు

బ్రతుకు క్షణికమైనది. ఆ ఒక్కక్షణములో నేడ్చుచు కాలముం బుచ్చుటకంటె నవ్వుచునె వెడలించుట మంచిది.

పుట్టుటకుఁ బూర్వముఁగాని గిట్టినతరువాతగాని మానవుఁడు లేఁడు. బ్రతికి యున్నప్పుడే యీ జన్మమే సమస్తమునై యున్నది. ఇది దాటితే మఱి లేదు లేదు. దీపమారిపోయినమీఁద ఆ వెలుతురు లీనమై మాయమై పోవుచున్నది. ఆ జ్వాల యెక్కడికిఁ బోయినదో దాని పర్యవసానమే మైనదో తెలియదు. అట్లే బొందినివిడిచిన ప్రాణము పలాయనమై వెళ్ళి పోవును దానికిఁక దిక్కేమి జన్మాంతరమేమి. అట్టివి కలవనుటవ్యర్థాభి మానము పెద్దమోసము, అందొక్క లేశమైనను నిజములేదు.

ధర్మపథమున నడువవలయునను మాటలువిన్న నెత్తిమోదు కొనునట్లుండును. ఇవి చాల యసహ్యకరమయిన సంగతులు. ఏలయందురా పాపపుణ్యముల కుత్తరవాదియై తేపు యేదేవునకో సమాధానము చెప్ప వలసియుండునను నది మరణానంతరము జరిగెడు గ్రంథము అందేమియు నిజములేదు. స్వప్నమునఁ జేసిన కర్మ జాగ్రతయందెట్లుత్తది యగు చున్నదో అట్లే నేడు చేయు పాపపుణ్యములు మరణానంతరము నట్టివి యగుచున్నవి. దేహము విడిచి పెద్దగంతువేసి లేచిపోయిన జీవునిబట్టి తెచ్చుట కెవరు కాచుకొని యుందురు. దేహము ప్రత్యక్షముగా దగ్ధమగు చుండఁగా జీవుఁడు ఛాయా మాత్రుఁడై యున్నాఁడను కొన్ననుదానిపై తట్టెడు నిప్పులు పోసిన పోయనిమ్ము పోసినవాని తెలివితక్కువతనము గోచరమగునేకాని దానివలన ఛాయకు బాధ యేముండును? మత్తుమందిచ్చి నంతమాత్రమున జడములై పోవుచున్న జీవదేహములకు నరకమని స్వర్గ మని యుండుట కెట్లు పొసఁగును.

చెట్లవలెఁ బుట్టటయు పురుగులవలె, ప్రాకుటయు, లేళ్ళవలెఁ బరు వెత్తుటయు, పక్షులవలె నెగిరిపోవుటయు నైసర్గికమైన జీవవ్యాపార మిది యొక ఓడు గెలుపులతోఁ గూడిన పాచిక. పాచిక నిర్జీవమైనను జీవ వస్తువులను తల్లక్రిందులుగా మార్చివేయుచున్నది. ఓడిన వానివి నేడ్పించు

చున్నది. అందులోని గూడార్థమేదో గ్రహించుట కెంతకాలమో పట్టును. పుట్టుపురుగు తనచుట్టును గూడల్లుకొని చచ్చును. అట్లే నీభ్రాంతిలో నీవు చచ్చిపోవుచున్నావు. నీ సంస్కారమే నిన్ను కడముట్టించుచున్నది.

ఈదృశ్యమయిన జగమంతయు మట్టియొక్క వికారము. తుదకు మట్టియై శాంతించును. ఈమట్టి యేమిటో గట్టిగాఁ దెలిసికొన్న నీకు సమస్తము బోధపడగలదు. అప్పుడే నీకానంద ముదయించును. అంతేకాని అభాసములైన నిర్వాహణములకై నిరీక్షించుట చచ్చిన వాని చెప్పులకై నిరీక్షించువాని హీన జీవనము వంటిది. కాని యిష్టమున్న వారట్టి భ్రాంతులకుఁ బోవచ్చును. కాని అయ్యో ఆస్వర్గమునఁగూడ రంభాది దేవతాగణికలు, వనములు, విహారములు, గానములు పానములు మున్నగు నానా విషయ లంపటములనంతములుగా నెదుర్కొనుచున్నవి. ఇంక నీ మహాసాదిత్యమున కంత మెక్కడున్నది. ఆహా! అచ్చట దేవుఁడు దర్శనమిచ్చునందు రటులైన నాఁతడొక దోఁబూచి. గొప్పపక్షపాతి. ఏమందురా అతని కంతయు సమానమేయైన నీలోకమున నేల యగుపడగూడదు?

మాకీశ్వరుడన్న శూన్యమున కర్థము. మానవుఁడును శూన్యమే.

కాని త్రాడునందు భుజంగభ్రాంతివలె శూన్యమైన చైతన్యమునందు ప్రతిబింబితములైన మృత్తికారేణుసముదాయమే యీదేహము. దీనికి సుఖమని దుఃఖమని రెండుత్రోవలు ఈరెంటికిఁ బర్యవసానమొక్కటే. పన్నె గడ్డికొఱకుచున్నది. ఇవి రెండును జడములే. అనఁగా పన్నాదిపోవును గడ్డిమాడిపోవునుకాని గడ్డి కొఱకఁబడి వ్యథఁబడుటకంటె పన్నె కొఱకుచు నానందమనుభవించుట సమంజసము. కావున నేను నేనను నీవు ఉన్నంతదాఁక ఒక క్షణమైన బీఱువోకుండ విలాసముగా నానందమునే యనుభవించుము. ఇదేమంచి బోధ దీనిలోనే సత్యమున్నది. తుదికెల్లరు స్మశానవాటికకుఁ బోవుదురు. చితిపేర్చువాఁడే అన్నిటికి స్వస్తి చెప్పివేయును. స్మశానమే సర్వదేవతాస్థానము. ఎల్లరాయా రామమున బూడిదై ఘటాకాశము మహాకాశములోఁ గలిసినట్లు నామరూపములు లేకుండ అంతమయి

పోవుదురు. ఇదేమోక్షము మరణము. మరణమే తేపనునదిలేదు. అదియొక గొప్ప అంధకారము అది కాలగర్భములో నున్నది. ఇది కాదనువారు నగుబాటున కొన్పదులు వారి యుపన్యాసములు పిల్లలన్నము తినుటకు బూచి బూచియని భయపెట్టు కథలవంటివి. బాలకులకు బంచతంత్ర కథ లెట్టివో పెద్దలకు వేదశాస్త్రము లట్టివి. అవియొక ఆటవస్తువులు.

దారులు కొట్టి స్త్రీలనెత్తుకొనిపోయి కొంపలు దోచుకొని గొప్ప భీభత్సములు నేయువారి దుండగములను బాపుటకు రాజశాసనములు లేని నాడు. ఈ వేదాంతేతిహాసము లేమియు కార్యకారి కాజాలవు. ఇంక నెవరికన్న యెండినయెడారి నీరు పీల్చివేయినట్లు, దరిద్రులకు మిక్కిలి రుచించును. మఱియు సోమరులకు వేషదారుల కిదియొక మంచి కాలక్షేప సాధనము.

అని యిట్లే మఱికొన్ని విషయములు నాస్తికులు నిర్వచించెదరు అవి యన్నియు నిజమైనను కాకపోయినను ఆస్తికులుచెప్పు కొన్ని విషయములు హిమవన్నగమువలె దోచుచు రూఢములై యుండ గాదని కన్నులలో దుమ్ముకొట్టుట కెవరికిని సాగదు.

ఈశ్వరుడన్న శూన్యమున కర్థమని మానవుడు శూన్యమేయని యనుట మిథ్యావాదము కేవల యుక్తిప్రధానమైనది. సత్య మిందెంతయు కొఱవడియున్నది. ఏమనిన నీశ్వరుడే స్వర్గముననో యగుపడుననుట కల్ల కావచ్చును. కాని అసలే లేడనుట గొప్ప పొరపాటు ప్రమాదము. అతడు లేకపోలేడు ఉన్నాడు. ఈ దృశ్యమానమగు, విశ్వమానవ ప్రపంచ మంతయు గలిపితే యీశ్వరుడు. ఈశ్వరుడంటే వేరే యెక్కడను దాగొనిలేడు. కూటస్థాత్మకమైన సమిష్టి వ్యక్తికే యీశ్వరుడని పేరు అదే మీరొకవేళ శూన్యమందురే?

ఆశూన్యమునే చక్కగా గ్రహించి దాని యాద్యంతము లాఘూలాగ్రిముగ గ్రహించి విమర్శించి యందులో ప్రవేశించి ఆసత్యమును

తెర పైకెత్తివేసి దాని యగాథమగు లోఁతును దీసి యందు ప్రవేశించి వెదకి దాని నిజతత్వమును బట్టుకొని గట్టిగ శోధించిచూచిన మహాతేజో రూపకమైన శక్తి యుదయించును. ఆందానందము జనించును సంశయములు యిచ్చిపోవును. శూన్యములనుకొనునవి, యతేంద్రియములనుకొనునవి, ఈశ్వరాస్తికనిష్పత్తియను సత్యాంతర్భాగమున వాస్తవములై పొడఁ గట్టును. ఇదే సాధకునిసిద్ధి మహామ్మదువారీ శూన్యములోనే సద్దీపము (మేరాజ్) చూచినారు అదే భక్తులకు ధ్యానసమాధిని దృశ్యమగునని బోధించెను. ఈశూన్యములోనే "మోసే" ఆ యీశ్వరుని అగ్నివలెను. ఋషుల తేజస్సువలెను జూచినారు. మఱియు

శ్రు. ఆకాశవత్సర్వగతశ్చ నిత్యః

నిష్కలం నిష్క్రియం శాంతం.

అని నుడివిరి.

ఇట్లే మూఁడేండ్లు దాటిన పిల్లవాఁడు తనసాటి పిల్లలతో నాడుచు అల్లరిచేయుచుండ తల్లి "యేమిరా అల్లరి చేయుచుంటివి అని యడుగ ఆ పిల్లవాఁడు.

ఏమి చేయుమన్నావు?

తల్లి ___ బుద్ధిగా ఉండాలి.

"దేవుఁడు బుద్ధి యిచ్చినప్పుడుంటానులే"

అలాగా ఒరే దేవుఁడేలాగుంటాడురా?

దేవుఁడేలాగున్నాఁడా? కాళ్ళు చేతులులేవు తెల్లగా ఉన్నాఁడు అమ్మా ఆకాశమునుచూచి వానిని పోల్చుకోవే యేమే అలా అడుగుతావు." అని చెప్పెను. నేనామాటలువిని చాల ఆశ్చర్యపడి తిరిగి వాని నేమిచేమిటని యడుగు సరికి వాఁడా దృష్టిలో నుండి మాఱి మఱియొక ఆటలోఁ ప్రవేశించినాఁడు.

ఇట్టి యీశ్వర యాదార్థ్యమును పరిత్యజించి గగనాదులపై తోటలు పేటలుకట్టి యేదో యొక యీశ్వరవ్యక్తి కలదని భ్రమించి బాధపడువారు కుప్పతిప్పలుగాఁగానబడు చున్నారు. ఆహా! వారి మౌఢ్యము మరల్ప వలయునన్న మనలనే మూర్ఖులని యెదురాడి కలహింప నుంకించెదరు. మఱియు నీశ్వర ప్రార్థనాదికము లన్నియు నిరర్థకము, నీరసములు, కాని పఞ్చపంచకమునందలి సూక్ష్మాంశములు అనఁగా అగ్ని, ఆపసు, సవిత మున్నగునవి యుపాసించిన అనఁగా వాని నొక వ్యక్తిగా మార్చి దానిపై తదేకచింతా-దీక్షయుంచిన నది తనకు స్వాధీనమై దివ్యావకాశము లెన్నో గలిగించి మహదానంద సాంద్రునిగాఁ గావించుచుండును. కాని ముముక్ష త్వము వేరు. ముముక్షువునకు సిద్ధులు సుకరమే కానిసాధనచేసియుండఁడు. కేవల సిద్ధునకు మోక్షములేదు. కావున మోక్షజ్ఞుఁడు సిద్ధులనపేక్షింపఁడు. బాలునియెదుట కలకండయు వెండి ముద్దయు నుంచిన నాతఁడు కలకండనే కై కొనగోరును. అబాలుఁడే పెద్దవాఁడై కలకండను వదలి వెండినిఁ గొనఁ జూచును. అట్లే తాత్కాలికానంద ద్యోతకములైన సిద్ధులను జ్ఞాని వదలి వేసి కేవల మోక్షానందపదవినే పరమావధిగాఁబెట్టుకొనును.

ప రి ణా మ ము

మానవున కెన్ని నిజములు తెలిసినను జడత్వమును వదలలేఁడను సిద్ధాంతములోఁగూడ కొంత నిజము లేకపోలేదు. చూడుఁడు. శ్రీకృష్ణుఁడు తనకొక క్షణములో రానున్న మరణమును తెలుసుకొనలేక పోయినాఁడు. జీసను సిలువపై ప్రాణములువదలనున్నప్పు "దేలీయేలీ" యని యీశ్వ రుని కాపాడుమని వేఁడుకొన్నాఁడు. పీరానెపీర్ పుత్రదుఃఖమున కన్నీళ్ళు విడిచినాఁడు. శంకరుఁడు తల్లిచావు విని దహనసంస్కారములకై వలవల వగచినాఁడు. అట్లేభక్తుఁడు భావవైకల్యములకు లోనగుచుండును. పూర్వ సంస్కారము లాతని నెంతయు నాక్రమించివేయుచుండును. మానవుఁడు భావతార్కికుఁడు. చేసి చింతించువాఁడు. గడిచిపోయినదానికై కూడ యేడ్చు వాఁడు. వాదమునం దోదని (Point) సమస్యయం గాదర ముంచువాఁడు.

క్షుత్పిపాసలచేతను అరిషడ్వర్గములచేతను పీడింపఁబడువాఁడు. ఇట్టివన్నియు జడత్వములు అయినను మానవ స్వభావమునైన నైమిత్తికాది జడభావములను నేరును మానలేరుకాని సంస్కరించుకొనుటావశ్యకమని చెప్పక తప్పదు.

రెండవ ప్రకరణము

- మానవుడు -

ఈశ్వరుఁడు జీవుఁడు అని రెండు వేరువేరు పదములు వినఁబడుచున్నవి. వానిని సమన్వయము సేయవలయునన్న నేవో కొన్ని యుదాహరణములఁ జేర్చక తప్పదు.

విత్తులో మొక్క ఉన్నట్టు ఈ భువనబ్రహ్మాండమంతయు నీశ్వరునిలో నున్నది. అవి ఉత్తర క్షణముననే జగత్తై పోయినది. ఆ యవధి మిగుల స్వల్పము ఇంచుమించు రెండును నేకకాలముననే సంఘటించినవనుకొనినను ఈశ్వరవ్యక్తి ముందు. రెండవది ప్రపంచకము. తాళముత్రిప్పితే గెడవచ్చును. చంద్రుఁ డుదయించితే వెన్నెల. ఉరిమిన ధ్వని. ఇట్లు కార్యకారణము లొకే సమయమున జరుగుచున్నను వ్యవహారము మాత్రము తాళము త్రిప్పితే గెడవచ్చునందురు. అట్లే యీశ్వరునకుఁ బ్రపంచమునకుఁ గలయనురూపము తెలియవలయును. కాని చంద్రచంద్రికలవలె జగదీశ్వరులు వేరు వేరు వస్తువులు గావు.

విత్తు చెట్టయినప్పుడు ఆ విత్తు వేళ్ళయందుగాని మానునందుగాని యుండదు. అట్లే జగత్తైన యీశ్వరుఁడు భూమిలోపలగాని ఆకాశముపైగాని యుండఁడు. అంతమాత్రమున శూన్యమనఁ జెల్లదు. చెట్టయిన విత్తు పండులో నగుపడునట్లు జగత్తైన యీశ్వరుఁడు మానవునిలో నగుపడుచున్నాఁడు. అనఁగా మానవుఁడును ఈశ్వరుఁడును నొకే రూపమని యర్థము. "ఖలఖతుల్ ఇన్సాన అలానూరతెహి" నావలె మానవుని సృజించితిని అని ఖురాన్.

మఱియు కొండ ఫోటో (Photo) తీసినట్లు బ్రహ్మాండమంతయు ఫోటోతీసిన సరిగా మానవాకృతి వచ్చితీరును. మానవుని (Expand) విశాలపరచిన బ్రహ్మాండాకృతి వచ్చును. మానవుఁడన్న నీశ్వరుని సూక్ష్మరూపము, ఈశ్వరుఁడన్న మానవుని విశాలరూపము. కావుననే మానవుఁడు స్వప్నమునఁ బ్రపంచమువంటి తన విరళరూపమును దాల్చు చున్నాడు. ఇదే సాధనలోఁబెట్టి శ్రీకృష్ణాదులు విశ్వరూపమనుపేర చూపించినారు. పాశ్చాత్యుల మెస్మరిజము కూడ నిట్టిదే తనలోగల విశ్వ మునే బాహ్యమున చూచుచున్నారు. తనలోలేని వస్తువు మానవుఁడు చూడలేఁడు. అను తత్వజ్ఞులమాట కల్లకాదు కావుననే తారతమ్యము లేర్పడుచున్నవి.

సర్వజ్ఞత్వాదిగుణవిశిష్టుఁడు సమష్ట్యాత్మకుఁడు డీశ్వరుఁడని కించిత్ జ్ఞత్వాదిగుణవిశిష్టుఁడు వ్యష్ట్యాత్మకుఁడు జీవుడని యీ యుభయుల కీషద్భేద మని సముద్రమువంటివాఁ డీశ్వరుఁడని అందొక చుక్కవంటి వాఁడు మాన వుఁడని కావునసముద్రమునకుండు మహత్తు చుక్కసముద్రమున కన్యము- గాదని యిట్లే జీవేశ్వరులనుఁగూర్చి తెలియవలసినదని పెక్కు గ్రంధార్థము లుగ్గడించుచున్నవి.

ఇందు కపిలాదిసాంఖ్యు లేవ్యక్తికావ్యక్తి ముక్తిఁ బడయునను చుండ-ఆత్మ ముక్కముక్కలుగా భాగింపఁబడవలసి యుండుననియు అటుల తుత్తునియలగు ఆత్మద్రవ్యమువలె నుత్పత్తి వినాశనములు, వృద్ధి క్షీణములుగలిగి బంధమోక్షాది బహువిధ వ్యవస్థల కాకరమగునని అట్లగుట సంఘటించదు కావున ఆత్మ అవ్యయమని ద్రవ్యమునుగాదని ఆకాశము వలె సర్వవ్యాప్తమైనదని ఘటాకాశమువలె ఆత్మ దేహాదులయం దగుపడు నని అద్వైతవాదులు చెప్పుదురు.

ఇదియును పూర్వోక్తనిరీశ్వరవాదమువలె కేవల యుక్తిసహమై వాదమునకు లొంగక మంచి విశ్వాసమును గడించుట కనువుపడుచున్నదే కాని యెంత విచారించినను ననుభవమునకు సరిపడుటలేదు. ఘటాకాశము

మహాకాశమునఁ గలిసిపోయిన తిరిగి ఘటమేర్పడిన నందాకాశమును నేర్పడును. ఇంక జీవత్వాదివికారవ్యవహారము లెప్పటియట్లు కులాల చక్రమువలె వచ్చుచు పోవుచుండును. కావున దీనికిని ననావస్థాదోషము పట్టుచున్నది. ఇట్లై యుక్తిప్రతియుక్తి రూపకమైన వాదములచే లభ్యమగు జ్ఞానము మిక్కిలి మలీమసమైనది. నీటిలోని తుంగవంటిది. ఏనుఁగునకుఁ బైకగుపడు దంతములు నమలుట కక్కఱకురావు. అట్లై వాదాలవల్ల తేలే జ్ఞానము ఫలమియ్యక పోవచ్చును.

ఈశ్వర సాక్షాత్కారము

ఆత్మ సాక్షాత్కారమునకే యీశ్వర సాక్షాత్కారమని పేరు. వేరే యీశ్వర సాక్షాత్కారమని తనకన్యముగా నగుపడు మఱియొక వస్తువు లేదు. ఉండదు. అలాగెవరికైన నీశ్వరవ్యక్తి పరోక్షముగా నగుపడిననది భ్రాంతియని యెఱుంగవలయును. మఱియు సమాధి స్థితియందు ముముక్షువులగు వ్యాసాది వలీ లగుపడవచ్చును. అంతే గాని జగత్ప్రతీతిగల యీశ్వరాదు లగుపడుదురనుట కల్ల అది యెంతమాత్రము విశ్వసనీయము గాదు.

ధ్రువునకు మార్కండేయాదుల కగుపడిన యీశ్వరుఁడు భావమాత్రుడు. అట్టి ప్రత్యక్షము సర్వసామాన్యముగా తాపసుల కెల్లరకగుట గలదు. పరితాపముతోఁ గూడిన తదేక దీక్షకే తదేక లక్ష్యమునకే తపస్సని పేరు.

ఆ దీక్ష పైగా నెచ్చటనో యీశ్వరుఁ డున్నాఁడని పొరపాటున నాతనిగుణానువర్ణనము మిక్కిలిగా సలుపుచు వేఁడఁగా వేఁడఁగా అది కొన్నాళ్ళకు అంతర్లీనమై తన్ను తానే చూచుకొనుట తటస్థించును. అదే యపరోక్షానుభవమగు బ్రహ్మసాక్షాత్కారము. అదే జీవన్ముక్తి. కాని యిట్టి యనుభవముచాల కష్టతరమైనది. ప్రాచీనులగు ఋషులు ప్రవక్తలు ఇంచుమించు నేటివఱకుఁగల బోధకు లిట్టిమార్గమునే యను

సరించువారుగా నున్నారు. వారి సిద్ధి. వారి ప్రబోధము కర్మ (షరీయత్) ప్రధానమైనను జ్ఞానప్రధానమైనను సత్యమును శాఖాచంక్రమణముగాఁ జూపుచు క్షణికమైన ప్రపంచజీవితమునందు మహాభీభత్సమగు సంసార సాగరనిమగ్నులగు జిజ్ఞాసువులకు బహుకాల సేవాతత్పరతచేతగాని లభించి నేరదని దానినే యుపదేశించుచున్నారు. అదియేసరియైనదని ప్రతిజిజ్ఞాసువును భావించుచున్నాఁడు. వాని భావమును మరలించుటకు సాధ్యముకాకపోవు చున్నది. కాని అట్టి పాత్రిత పంధలన్నియు వదలి కేవల "ఆత్మ" ఉన్నది యున్నట్లుగాఁ దెలిసికొని వేదాంత విజ్ఞానమంతయు క్షణములో ముగించ వలయును. ఉత్తర క్షణమనునది లేదు.

ఏక్ ఖదం మే ఖుదాక త్తై పానా
బే సమఝు కుకహోహై మవ్ కానా

అనఁగా ఈశ్వరు లొక్కయడుగులో పొందవలయును లేకున్న మూర్ఖునకిఁక నాత్మ సాక్షాత్కార మెక్కడిది? అని యొకభక్తుడు.

తాను ఈశ్వరుఁడనగా ఆత్మ, ఆత్మయనగా తాను.

టార్పెడో యోడలెక్కి జలగర్భములు భేదించుకొని పాతాళ మునకుఁ బోవు తెరువులు కనిపెట్టినవారును విమానారూఢులై భూమి విడిచి యాకసము గడిచి భువర్లోకము నక్షత్రాదిలోకములకుఁ బోవు వారును కొండ కడుపుప్రక్కలి మణుల మణిజాలంబులు బడయుత్రోవలు కని పెట్టినవారున్నారేకాని తానెవరో తెలిసినవారులేరు. అప్రసంగము వచ్చి నప్పుడెల్లవార లంధులై పోవుచున్నారు.

నేననఁగా ఎదుటివానికి నేనేలాగున నగుపడుచున్నానో అదే నేను. నేను నేనను నిశ్చయజ్ఞానమే బ్రహ్మసాక్షాత్కారము. ఇదే జీవన్ముక్తి. జీవన్ముక్తునకు ఈ జగత్తొక నల్లపూసవలె దోఁచును. మిక్కిలి నీరసముగా దోఁచును. భయ విరహితముగాఁ దోచును. తన్నుతాను తెలియనంత

వఱకు తానీ లోఁకమున నొక పురుగువలె నుండును. తానెవరో తెలిసిన వెనుక నీ లోకమే తనలో నొక యణువై పోయి యుండును. సంశయ మను తెర నెత్తివేసితే బాహ్యాంతర సమస్త పదార్థములకు సాక్షియై నాటక రంగము ప్రక్కనున్నవారికి నటకుని నిజస్వరూపము గోచరమగునట్లు ఈ సృష్టి రహస్యమంతయు తేటతెల్లమైపోవును. అదే యానందము. ఈ బ్రహ్మానందానుభవమునకై పెక్కురు పెనఁగులాడుచు దోఁబూచులాడు చున్నను అసలు ఈ ముడి వీడక నేననే రహస్యము తెగక జీవభావములో పడి కొన్నివేల యోజనముల క్రిందకు దిగిపోవుచున్నారు. అదే భ్రాంతి యిట్టి భ్రాంతి పోవుటకు నీశ్వరుని సంపూర్ణ స్వరూపము మున్నగు తత్వ రహస్యములు మీ యెదుటఁ బెట్టినాము. ఇది మీరు మననము సేయకున్న నది మీదే లోటు.

మ ర ణ ము

"మరణము మరణమే మరణానంతరమంతా మిథ్య ఈ మరణమే అన్నిటికి స్వస్తి చెప్పు బలిపీఠము. అదిగో స్మశానము భయముచే సంక్షు భితమై మిక్కిలి భీభత్సముగానున్నది. దీనికావల నేమియును లేదు." అను నిరీశ్వర సిద్ధాంతము దేహాదులను వదలిపోవుటకుమాత్రమే సూచించు చున్నది. కాని జీవన్ముక్తి అనఁగా బ్రతికియుండఁగనే శరీరపరిత్యాగమగు ఆత్మ తత్వవిజ్ఞానమునకివి కేవల బాలబిభీషికా ప్రసంగ సంగతములు.

ఆత్మ (బ్రహ్మ లేక హఖ్) యైన తనకిప్పుడే ఒక వ్యక్తిత్వ మును (Personality) ప్రత్యేకతయు ప్రత్యక్షసాక్షాత్కారమైన నిజ స్వరూప నిష్పత్తియు బంధరహితమైన యానందమును నేననే కృతనిశ్చ యమువలనఁ గలుగుచుండ మరణమని వేరుగ నొక యాకస్మిక పరివర్త నము లేనేలేదు. రానేరాదు. ప్రకృతిచే గోచరములగుచున్న మరణాది వికారములు నిద్రమత్తున జోగువాఁడు జోగి జోగి పడి నిద్రించి లేచును. అట్టివానిలో నేమిమార్పును రాక ఆ నిద్రాబద్ధక మొక్కటి మాత్రమే

పోవును. అట్లే యాత్మయైన తనలో కలుగు మరణము మరణవాసనను మాత్రమే తీసివైచి తాను యథాప్రకారమే తానుగా నుండును. అద్దముపై ముసుఁగు తీసివేసినప్పుడందు ప్రతిబింబితమైన ముసుఁగును ఛాయయుఁ బోయి అద్దము అద్దమువలెనే యదార్థముగా నున్నట్లు మరణానంతరమాత్మ యాత్మగనేయుండి దుఃఖరహితమైన సుఖమునే పొందును. అనఁగా బ్రతికి యున్నప్పుడేస్థితి నుండునో యేజాడ నేపక్కి నేతీరున నుండునో యదే తీరున నుండును. దీనినిగూర్చి యింకనుముందు వివరింపఁబడును.

దుఃఖము లేకున్న సుఖమెట్లు తెలియునందురా? తెలియును. విశ్వ శరీరియైనప్పుడు తనకాశ్రయమైన జడములయందు దుఃఖనివృత్తి కర్దమైన నిరంతర విజయము (Success) గలుగుచుండును. అదేయానందము. అది జాతీయముగను సహజముగను నుండునుగాని విషయముగా నుండదు. కావుననే పెక్కురు మృతుల-గోరీలయొద్దకుఁబోయి మనోరథములఁ బడయుచుందురు. ఇట్టివే తిరుపతి మున్నగునవియని యెఱుంగవలయును. బాగ్దాదు మండలములో నేడవశతాబ్దప్రాంతమునబుట్టిన అబ్దుల్ హసన్ ఫీరఖాని యను బాలుఁడు బాయజీద్ బుస్తామి గోరియొద్దకుఁబోయి ఖురానభ్యసించెను. గోరీలోనుండి పాఠము వినవచ్చుచుండెనట.

యాజ్ఞవల్క్యుఁడు వైశంపాయనునియొద్ద యజుర్వేదము నేర్చి కొనియెను. వైశంపాయనునకొకసారి కోపమువచ్చి నావిద్యనాకిచ్చి వేయుమని యడుగ యాజ్ఞల్క్యుడావిద్యఁ గ్రక్కివేసెను, తిరిగి యాతఁడు సూర్యునియొద్ద నేర్చుకొన్నాఁడు. ఇట్టివి యిప్పటికిని సాధ్యములే. బరంపురమునొద్ద ఇచ్ఛాపురమున ఫకీరుకొండపై నేటికిని విద్యార్థులు పోయి కృతార్థులగుచున్నారు.

దేహము

చైతన్యమునఁ బ్రోగుపడిన మృత్తికారేణు సముదాయమే దేహము. నీళ్ళయందు మట్టికలిసి యెఱ్ఱఁబాఱినట్లు ప్రకృతిచేఁ బ్రతి

బింబితమైన యాత్మ (చైతన్యము) దేహమువలెఁ దోఁచును. కాని పాలయందు నెయ్యివలెనే దేహాదుల యందాత్మ యేర్పడుచున్నదని యెఱుంగవలయును. పాలు వెలుగవు నెయ్యి వెలుగును. నెయ్యిపాలలోనిదేయైనను సక్రమముగాఁ దీసినప్పుడే యది వచ్చును. గాని లేనినాఁడది క్రుళ్ళిపోవును. అట్లే దేహాదులు తరచినప్పుడే ఆత్మతత్వము స్థిరపడును. లేనినాఁడు నిరీశ్వరుల వాదప్రకారము ఉప్పుసముద్రములోఁ గలిసినట్లు అభావమును పొందును. కావున మానవునకు బ్రహ్మజిజ్ఞాస మిక్కిలి యావశ్యకము లేకున్న ప్రకృతిభార మణఁగదు. నీట మునిఁగియున్న వానినెత్తిపై యెన్నివేల కడవల నీరున్నను వానికది బరువనిపించదు. పైకివచ్చి యొక కడవ నీరు నెత్తి నెత్తుకొనుమన్న నాతఁ డెంతయు వగఁజెందును. అట్లే ప్రకృతిబద్ధులకు దేహము భారముగాదు. ప్రకృతిపరిత్యాగుల కిదియొక లేశమైనను మిక్కిలి బాధాకరముగనే యుండును.

యోగము

ఒకటి రెండుమాటలు దీక్షాబద్ధులై విన్న బ్రహ్మజ్ఞానమంతయు తెలిసి ఫలసిద్ధి వచ్చివేయును. అవి రెండు మూఁడు తరగతులుగా విడఁదీసి యీషదభ్యాసమున ఆ దృష్టి ఆ దీక్ష ఆ తదేక లక్ష్యము అనఁగా ప్రేలివంకఁ జూచిన ఆ ప్రేలేగాని రెండవవస్తువు అగుపడరాదు. అట్టి నిదానము అలవరుచుకొన్న ఆ దృష్టి తనయందు నిలిచినప్పుడు తన్మయత్వము (యోగనిద్ర) వచ్చివేయును. దీనినే యోగము లేక నిమాజు మఱియు తురీయము తురీయాతీతమని చెప్పుదురు. ఈ స్థితి వచ్చినవానికి పరంజ్యోతి ప్రత్యక్షమగుచుండును. ప్రణవనాదము శ్రవణ శ్రావ్యముగా వినిపించుచుండును. దానితో నన్ని సంగతులు తనంతట తనకే యర్థమైపోవును. ఇంక నడుగవలసినవి తెలిసికొనవలసినవి యేయర్థములును నుండవు. బాహ్యాంతర రహస్యములన్నియు దెలిసిపోవును. అంతటితో నీజ్ఞానకాండ మంతయు ముగిసిపోవుచున్నది.

దీనికై వేలకొలఁది లక్షలకొలది గ్రంథములు సాధనములు, యోగములు, ముద్రలు, వివిధభాషలలో వ్రాసి పెక్కు సాదృశ్యములు చూపి యపారమగు సాహిత్యశిల్పములగుపరచి యున్నారు. ఆమహాఘాతజలార్ణవమునఁ బడెనేని మఱి యీజన్మకు పైకిలేచుటకు సాధ్యముగాదు. అవి యిసుకపాఁతరవలె పెక్కు బుద్ధిమంతులచేఁ దార్కిక సంప్రదాయములను బట్టి నిగూఢముగాఁ జర్చించిన మహావిషయములే అపురూప విజ్ఞానప్రదమగు దివ్యమార్గములే అవి చదువుటకు వినుటకు నాచరించుటకు మిగుల నాసక్తియు నుత్సాహమును జనించును. కాని యొకప్పుడు ఫలసిద్ధికి వచ్చుదమన్న నివియన్నియు రాకాసులై యద్భుతగులవచ్చును. అవి పద్మవ్యూహమువలె అభేద్యమైయప్రస్తుతమై ప్రాణసంకటములై పోవచ్చును.

బాగుగాఁ జదువుకొన్న కొందఱు విద్వాంసులు వలయాకారముగ, గూర్చుండి "అల్లాహూ" అనుమంత్రము నెలుగెత్తి యఱచు చుండిరి. అదే ముక్తి యనుకొనుచున్నారు. కొందఱేదో జ్యోతిని నాదమును చూపుమని చూడవలయునని పలుబాములు పడుచున్నారు. ఈ పద్ధతిగల వికారవ్యవహారము సర్వాత్మనా తీసివేసినగాని గాజుచిమినీ సుద్దతో తోమివేసినట్లు పూర్వవాసనావేసితమైన భ్రాంతిజనకములగు గాఢాజ్ఞానమంతయు మనస్సునుండి శుభ్రముగా పులిమి వేసినగాని మేము చెప్పు తత్త్వప్రతిపాదకమైన మహాజ్ఞానమంటనేరదు. అసలు అర్థమేకాదు. మీ కన్నులకు నెఱ్ఱనియద్దాలు పెట్టుకొన్న జగమంతయు నెఱ్ఱఁగా నగుపడును. అది తీసివేసిన ఉన్నది యున్నట్లగుపడును. అట్లే పూర్వపరిచితమైన పరోక్షభావములు వదలవలయును. ఆవల నిజము బయలుపడును. ఇది సత్తా అసత్తా నిర్గుణమా సగుణమా యని తెనఁగు లాడజనదు.

రాఘవపాండవీయము వ్రాసినకవి ప్రతిపద్యమునకు రెండర్థములున్నవి. అవి యేక కాలమునఁగాక తొలుత రాఘవార్థముగనో పాండవార్థముగనో యర్థము చేసికొని తరువాత రెండవది గ్రహించుఁడని వేఁడినట్లు మేము చెప్పు ఈబోధ తొలుత సద్వస్తువుగా గ్రహించి ముగించిన

వెనుక నాస్తికాది అసద్వస్తువుల కవకాశమెటుసంఘటించెనో తెలిసికొన వచ్చును. ఇదియొక చిన్న పొత్తమైనను ఇందలి ప్రతి చిన్న విషయ మునుగూడ విడువక దృష్టిపథమునందుంచిన గూఢార్థములెల్ల తేటతెల్ల ముగ విడిపోవును. ఛిన్నసంశయులై మోహమును జెందరు.

గురువు

బ్రహ్మజ్ఞాన ముపదేశించువాని కాప్తుఁడందురు. ఆప్తుఁడన మంచి చెడ్డలయందుఁ దోడ్పడువాఁడును భేషజము లేనివాఁడును అని యర్థము. ఒక శిష్యునికొక గురువీశ్వర సాక్షాత్కార ముపదేశింప నాతనికి గేదె కని పించినది. గురూజీ! నాకు గేదె యగుపడుచున్నది. ఈశ్వరుఁ డగుపడలేదని చెప్పినాఁడు.

గురువు విని నీవు పూర్వాశ్రమమున గేదెను మేపినావు. అని చెప్పి వానికా భ్రాంతినుండి తొలఁగించెను. గురుశిష్యులకంత స్వతంత్రత యుండవలయునని భావము. చీఁకటిలో చిన్న వస్తువు దీపము కన్నులునున్న నగుపడును. దీపముపెట్టి కన్నులు మూసినను కన్నులువిప్పి దీప మార్పి వేసినను వస్తువగుపడ నేరదు. అట్లే దీపమువలె గురునిసహాయమున శిష్యుఁ డీశ్వరు నెఱుంగవలయును. ధ్యానసమాధిలో గురువును నెదుటను చూడ వలయును. ఆ దృష్టి అలా లగ్నము చేసితే గురువగుపడును. ఇది మొదటి (Stage) రంగము.

మంత్రము

బ్రహ్మజ్ఞానసాధనమునకు మంత్రము అక్షరాభ్యాసము వంటిది "గాయత్రి" "కల్మా" ఇవే మంత్రములు. మంత్రములన ఈశ్వరరూప నిష్పత్తిని ప్రతిపాదించునవి. ఇవి పూసలలోని దారమువలె భక్తులను నొకటిగాఁ జేయు కట్టుత్రాఁడు. సూదంటురాతి నంటిన సూదు లొక దాని నొకటి యాకర్షించినట్లు దీనివలన సంఘీభావమును సుస్థిరచిత్తము (Concentration)కుదురును. మానవునిలోనివిద్యుచ్ఛక్తి (Electricity)

సుషుమ్నా(షారగ్) నాడియందున్నది. ఆద్వారము తెఱచి పరమార్గమునం డంధకారము లేకుండ సేయు దీక్షకివి సాధనములు. భవసాగరము దాటుటకు మంత్రము పడవవంటిది.

గాయత్రి॥ ఓం భూర్భువః స్వః తత్సవితుర్వ రేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో
యోనః ప్రచోదయాత్ ॥యజు॥ ౩౭ మం ౩॥

కల్మా॥ లా ఇలాః ఇల్లల్లా॥ ఇల్లల్లా
మహమ్మద్ రసూ లిల్లా॥

భాండశుద్ధిలేని పాక మపూజితమైన తెఱంగున సద్గుణసంపత్తి లేని వానికి బ్రహ్మవిద్యరానేరదు. ఒక గురుసంప్రదాయమునకుఁ జేరిన వారందఱొక చెట్టునకుండు శాఖలవంటివారు. ఏవంక వ్రేళ్ళకే మాత్రము నీటిచెమ్మ లభించినను, నది చెట్టంతకుఁ జివరాకులదాఁక పచ్చబాఱఁజేయునట్లే శిష్యుఁడు తపస్సు చేసినను ఆ తపోఫలశక్తి యెల్లరకుఁ గానంతకానంత పంచబడునని యెఱుంగవలయును. మఱియు తపస్సుచేసినవారి కేమియు తఱుఁగదు.

పరతత్వ కీర్తనములు

కృతి

శా. శ్రీ యాఖైలలీషా గురూత్తముని సం
సేవించు విద్యాప్రభా
ప్రాయంబైన వెలుంగు నింగిత ముషః
ప్రాభాత సంధ్యాతమో
ధ్యాయం బైన నిశాకవాటముల హృ
ద్ధ్వాంతంబుతోఁబాటు పోఁ
ద్రోయం జాలు తదీయ తేజ మొదవెం
తో వేట్క నర్థించెదన్.

పీఠిక

పరమ తత్వార్థ ప్రతిపాదకంబును నిహపర తారకంబును నానా కలుషాపహారంబును నగు నీ వేదాంత "పరతత్వ కీర్తనములు" పీఠికాపుర వాసులును మజ్జనకులు వివిధ భాషావిదులును విజ్ఞాన యోగసాధన మంత్రాది విద్యావేత్తలుననగు శ్రీశ్రీ మొహియద్దీన్‌బాద్షా గురువర్యులచే రచింపఁబడినవి. ఇందనేక తత్వజ్ఞాన రహస్యము లధ్యాత్మక కళాకోవిదులు తెలియవలసినవి గలవు.

ఇది పదకవిత్వము - పదకవిత్వము లాక్షణికులు కవిత్వ లక్షణమునఁ జేర్చికొనలేదు. ఇం దుదాత్త అనుదాత్తస్వరము లారోహణా వరోహణములచే హ్రస్వములు దీర్ఘములు దీర్ఘములు హ్రస్వములై వికృతాకృతిఁ గలిగియుండును. అయినను రాగము మేళవించుటచే శ్రవణశ్రావ్య మాపాదించుచున్నది. "రసాత్మకం కావ్య" మనునదియు లాక్షణిక మతమైనను చందోబద్ధమగు కవిత్వమునకే వర్తించుననుచున్నారు.

ఇవి నే నందందు సవరించితిని. కాని వ్యాకరణాదిచందోదోషములు నివారింపఁ బడలేదు. ఇవి భావప్రధానములు వేదాంతవిదులకే గాని తదితరులకు దురవగాహములై యుండును.

వేదాంతమునకుఁ బరమావధి సమాధి. సమాధిస్థితినిఁ బడసిన సాధకుని దృష్టి ప్రపంచమును పరబ్రహ్మముగనో నల్లపూసగనో చూడఁగలదు. కాని యది యనుభవైకవేద్యము గావున వ్రాసి యక్షరములలోఁ జూపింప సాధ్యముగాదు. కావున భక్తులు అక్షర సాంకేతికమైన విద్యను లెక్కింపక ఆత్మవిద్యనే ప్రధానముగాఁ బెట్టుకొని వారికేది యగుపడునో అదే ఆ రీతినే అయాచితముగా పాడ నారంభించెదరు. అవి యొకప్పుడు వ్యాకరణబద్ధమైన స్వచ్ఛమైన భాష కాకపోవచ్చును.

కాని అందెన్నియో నేర్చుకొనవలసిన రత్నసదృశములైన భావవైర శ్యము లుండును. అట్టివి పరతత్వ కీర్తనములు చదివినవారి కెఱుక పడకపోవు. ఇవి మా తత్వగ్రంథమాలకు రెండవ కుసుమము.

ఈ పరతత్వ కీర్తనములు రచించిన శ్రీ మొహియదీన్ బాద్షా గారు 96 ఏండ్లు అవిచ్ఛిన్నమగు దివ్యజీవనము గడిపి స్వస్థానమున క్రీస్తుశకము ది 10-2-1928 సం॥ తేదీని తమ భౌతికకాయమును చాలించి దివి నలంకరించిరి.

వీరి వంశము బ్రహ్మవిద్యకానుపూర్వికమైనది. పూర్వము పారశీకమునుండి ఢిల్లీగుండా హైదరాబాదునకు వచ్చి పిఠాపుర సంస్థాన స్థాపకులతో నిచ్చటకు వచ్చి నివసించెను. అటుల వచ్చిన మొదటి పురుషుఁడు "మదీను కబీర్‌షా" వీరి యాధ్యాత్మికశక్తులు ప్రజలు పరీక్షించి యెందఱో శిష్యులుగాఁ జేరిరి. అది మొదలు ఆంధ్ర దేశమున వీరి పీఠము నెలకొల్పఁబడినది. గాని మా పితామహులు "కహానేషా" గారు బాల్యముననే తమ పితరులను గోల్పోవుటచే మహాయోగియు నవతారియునగు శ్రీశ్రీ అఖల్ అలీషా గురుస్వాముల వారి అండఁజేరి తిరిగి బ్రహ్మవిద్య నభ్యసించి లోకసామాన్యమునకుఁ బ్రబోధించుట కారంభించెను. అది యీ కృతి కర్తలగు మా తండ్రిగారి నాటి కీశిష్య వర్గ మాఱువేల వఱకుఁ జేరినది. ఇందు బ్రాహ్మణాది చాతు ర్వర్ణములును మహమ్మదీయులును పెక్కుఁడు గలరు.

అందు పండితులు కవులు పెక్కుకృతులు రచించిరి. వాని వివర మిందు దాహరించిన గ్రంథవిస్తరమని మానివేసితిని.

పిఠాపురం
10-6-30

ఇట్లు,
ఉమర్ ఆలీషా

శ్రీ

పరతత్వ కీర్తనములు

హయరీరాగము - ఆటతాళము

ఘనశక్తి యుక్తుడవు - ననుబ్రోవుమీ పెద్ద
పనిగాదు భక్తుడను - గురురాయా ॥గురు॥
మును నీవిరాడ్రూప - మున జగముదయించె
గను నే నన్యుఁడగాను - గురురాయా ॥గురు॥ 1

క్రిందుమీదెఱుఁగని - కందూలతోఁగూడి
నిందాల పాలైతి - గురురాయా
అందమైన సదా - నందయోగమగ్న
మందుంచి నన్నేలూ - గురురాయా ॥గురు॥ 2

నాదమె నరుఁడు చి - త్స్వాధాన మెఱిఁగిన
వాదాము లడుగంటు - గురురాయా
మోదాముతోబిందు - పాదామె కళ ప్రణవ
పాదోధి యెదఁజూపు - గురురాయా ॥గురు॥ 3

భుజముల నయనాము - లజునీదె యెఱుక నీ
సృజనయె వాక్కూలు - గురురాయా
నిజజీవ స్థానాము - నీది భావము నాది
భజియించు నను బ్రోవు - గురురాయా ॥గురు॥ 4

సాహస్రారము మించి - యూహించి చూచితే
దేహ మధ్యమునందు - ॥గురు॥

సోహంబనియెడు ఆత్మ మోహరహితమై సం
దేహము లడగించె - ॥గురు॥ 5

ఎందెందు వెదకీన - నందందె గలవని ని
న్నందా రందరు గాదె - గురురాయా ॥గురు॥
డెందంబులో జీవి - చందంబుగా వెల్గు
చుందావు రేపగలు - గురురాయా ॥గురు॥ 6

పదద్వందములు వాయా - పదమూలె శి తనువు
మొదటిప్రణవము జూడ - గురురాయా ॥గురు॥
సదయ యాఖైలలిషా సామి మొహియదీన్ బాష్యా
ముదమారఁ బ్రోవుమీ గురురాయా 7

క. సత్వము శాంతమును దయా
తత్వము చిత్తమున నిల్పి - లోలత గుణ సం
గత్వము వదలి సతంబును
సాత్విక సదసద్వివేక - సంపదఁ గనుమా.

జాలికాంభోజి - అటతాళము

తెలుసుకో వశమా - ఓమనసా నిను తెలుసుకో వశమా
చెలిమినిగాఁ బలిమినిగా సులువునఁగాని ॥తెలు॥ 1

నేనై నిలిచిననూ - ఓంకారమెద
లోను విడిచిననూ - నా నిలిపిమూ
లోను దోఁచిననూ - శివ శూన్యమహ
తానె పల్కిననూ - నీమహిమలె
న్నేని నేర్చితేను మురయుచు మోహమునను
పరవశమాయె - మేను

మనవంటిని వినుమంటిని
కనుమంటిని చనువునగాని ॥తెలుసు॥ 2

ఏలా వెడ నైతి - ఏకత్వమున
బేలానై పోతి - యెంతో విషయ
లోలూడ నైతి - నీమోహజా
లాళీ పాలబడితి - ఏలితివా
మూలము మూల ప్రకృతి
కీలెఱిఁగితె నేను - నాలయమైతె నీవు
లీలలలోన రావు
లేకుంటివో - దాగుంటివో
కడనుంటివో - సుద్దులులేక ॥తెలుసు॥ 3

జాలి పడవేలా జన్మాదులు జరుపూట
వీలా నిను గాలించి గనుగొనుట
మేలా వలపధికమై
తాళాగా జాల - శరణంటిని ఎఱుకవునీవు
చాల మరులను బడితేల
జాలను నేలరాల - గొట్టకు వట్టి
కాల హాతినమ్మితి - తల వంచితి గురి నుంచితి
చొఱువునగాని ॥తెలుసు॥ 4

జీవమె నీవు గావ - స్థిరమైతే భావము తెలుప
లేవ కల్పనచే దేవుఁడ వీవ
కేవ లద్భుతం
బీవట మనలెదవ - శివుఁడంటె ఔనని పల్కి
నావు హరివయి నిల్చినావు - మువ్విధమూన
నీవు అవతరించి

నావు - ఆఖైలలీ అఖమల్ అలీ
మొహిద్దీన్ బాష్యానుతునింక ॥తెలుసు 5

కం. నాదము నాదము నందున
భేదముగా మాయమాయ - బిందున బిందున్
సాధనము నెఱిఁగి నిలుపుము
ఖేదము లేకుండ నాత్మ - కృతకృత్యుఁడవై.

మధ్యమావతిరాగము - ఆటతాళము

వినరయ్యా వినరయ్యా - వినరయ్య సఖులార
విన్నవించెద తత్వ విజ్ఞానము ॥విన॥ 1
తారకమెఱుఁగని - తపసు తామసమౌ నోం
కారమాత్మ తరచా తరమౌనటరా ॥విన॥ 2
తనయాత్మ తన్మయమై - చిన్మయానందము
తనుగన్ననమనస్క - మదియేనురా ॥విన॥ 3
సత్యమందాసక్తే - స్వస్వరూపపువ్యక్తి
వ్యత్యాసా మనివీడ - నాఁడకురా ॥విన॥ 4
శాంత మత్యంత ది - గంత కీర్తి తేదా
శాంతిమతిని గనుటె - సారూప్యము ॥విన॥ 5
శిష్టచిత్తమై జ్ఞాన - సిద్ధి చిన్మయ శక్తి
దుష్టాపేక్షల కిఁక తా - వెందుండురా ॥విన॥ 6
ఎన్నెన్నో విధముల - వెదకితి నీతెరవు
నన్ను నేగనుట - గనరాదాయెగా ॥విన॥ 7
త్రిగుణాన్వితాత్మ త - త్వము మలినామై సల్పు
త్రిగుణ రహితాత్మ శు - ద్ధ తత్వమురా ॥విన॥ 8
సహజా మనస్క మా - ఖైలాలి గురుసేవ
మొహియదీన్‌భాష్య - సాధించేనురా ॥విన॥ 9

క. మూలకమలమునఁ బుట్టియు
ఫాలమునన్ జేరి లోక । పాలెము దిరుగున్
లీలను నాదము హంసగ
పాలము బద్ధలగుటిదియె । పలికిరి బుధులున్.

సావేరిరాగము - ఆటతాళము

సన్నుతించెదను నాగురుని నన్ను
మన్ననతో బ్రోవు మనుచు వేఁడితిని ॥సన్ను॥ 1

కన్నెడ సేయవద్దంటి నన్నా
పన్నాని దయఁజూడు - పన్నాగభరణా
పన్నగ పాపహరణ - ఉన్నతదీన శరణా
ఖిన్నాని నన్నేలు కరుణ - ॥సన్ను॥ 2

నిన్ను నమ్మితి భ్రమ బాసితిని నన్ను
నిన్నాని దెలిసి నియమమ్ముచె గొలిచి
కన్నుల నడుమా నిలిచి
తెన్నిదియాని తెలిసి
నిన్నాశ్రయించితి వలసి గాన
విన్నాణమౌ మతిని గలిగి తలవంచి ॥సన్ను॥ 3

పొందితి రాజయోగంబు నందు
జెందిన సాంఖ్య తారక యమనస్కంబు
లందిన యా యోగంబు
నందలి యనురాగంబు
చందంబు నేనై కరంబు
బిందు నాదంబు కళజీవి నై యోంకారంబు ॥సన్ను॥ 4

అయమాత్మ బ్రహ్మమందురు దాని
మయ మాహమస్మి బ్రహ్మమనియు బల్కుదురూ
త్రయభక్తు లెఱుఁగరూ
త్రయ జ్ఞాన మెఱుఁగారు
త్రయగుణ్య రహితమెఱుఁగారు బ్రజ ని
స్త్రయ గుణ్యపథవిచరితా మనుచు నేరు ॥నన్ను॥ 5

ఏక పత్నికాశ సర్వేశా సకల
లోక సహకార గురువా ఖైలలీషా
చేకొని మొహిదీన్ బాషా
సాకుమ ధరవిశేషా
స్తోకైక జ్ఞానమనీషా ఎల్ల
శోకంబు లడుపూము భక్తైకపోషా ॥నన్ను॥ 6

క. త్రిగుణములు మూఁడు మూర్తులు
సగుణగుణం బీశ్వరుండు • నాత్మమయంబై
భగవంతుఁడనఁగ బరఁగెను
సుగుణంబే సూత్రధారి • చూడుము వత్సా!

క. శుద్ధాత్మ విష్ణురూపము
శుద్ధాత్మయె హంసతేజ , సూక్ష్మాణువులన్
నిర్ధారణయగు శ్రుతులను
శ్రద్ధాత్మన్ నిల్పిచూడ • సద్గుణతిలకా

కమలంబు లాఱునొక్కటి
కమలాత్మం డాత్మనుండు • కనులయుగమునన్
యమున సరస్వతి గంగలు
సమమై ఘ్రాణంబునుండు • శ్వాసకుదరిగన్.

శ్రీరాగము - ఆదితాళము

నిను నమ్మి నానురా - నన్నుబ్రోవ రాదా స్వామి
నిను నమ్మినానురా - వినుతదేవాది దేవా
దీనుఁడాను గావరా - ॥నిను॥ 1

రేచకపూరకముద్వయము
యోచనఁ జేయు నాదు
లోచన మయములో జ్యోతి
సూచనా నీ వేనురా ॥నిను॥ 2

కుంభక స్తానమునందు
గుంభనంబై యున్న త్వత్సో
రంభ దీప్తి దీపించు చున్నది
సంభవం బెటుల నౌరా ॥నిను॥ 3

చారు ఇడా పింగళ సుషుమ్నా
దారులను నేనేగిచూడ
తారకము శోభిల్లుచున్నది
ఆరహస్యము జెప్పి పోరా ॥నిను॥ 4

అలవిగాని నీనా మస్మరణ
తెలిసి నే భజియింప నేరా
లలితతత్వ మసి విచారము
దలఁప నేదో తెలిపి పోరా ॥నిను॥ 5

ఎంతవేఁడి నానుగాని
సుంతైన దయఁ జూడవేరా
అంతమతియే పొంతఁ బోవునొ
చింతఁజేసి నిలుపవేరా ॥నిను॥ 6

పరమ శ్రీ యాఖై లలీ షా
గురుఁడు మొహియదీన్ బాష్య నేలు
తెలుగునను నా మఱుఁగువిప్పి
తెలివుజూపు కృపను గనరా

క. రూపంబును నామంబును
నేపునఁ జిత్కళలతోడ • నేకంబై కన్
బాపల స్థూలము సూక్ష్మము
జూపడ నాఖైలలీ వి శుద్ధుఁడు దెలిపెన్

క. నిగమము నాదబ్రహ్మం
బగు మనమే శుద్ధసత్వమై యున్నయెడన్
సుగుణ వచస్సులు సుస్వర
మగు రాగమె నారదుండు నగు నిక్కముగన్

క. రాజస తామస మణచియు
పూజితగతి భవము బాసి • పుణ్యాత్ముఁడవై
రాజిల్లవలయు లేనిచో
భ్రాజిత ప్రభువై ననేమి • ఫలము లభించున్

క. ఇది సత్యం బిది సత్యము
మదినెప్పు డసత్యపథము • మానుము తుద క
య్యదియే నీపొదని శ్రుతి
మొదలెఱిఁగించెను ప్రబోధ • మున గనుమనఘా

సావేరిరాగము - అటతాళము

ఏతపంబు చేయఁజాలను నే చేయఁజాలను
నాతరము గాదు మహిత శాస్త్రములను జదువను

ఏతపంబు చేయఁజాల
పాతకములఁ బడయఁ బోల
ఖ్యాతికొఱకు ప్రాక నయయో
నీలి యొకపె నమ్మియుంటి ॥ఏ॥ 1

యోగ సాధనముల నేరనూ
సాధనము నేరనూ వేదాంత మందు
యాగ భోగ త్యాగ మెఱుఁగనూ
ఆగమైక ఖేచరి భూచరి
నాగమధ్య షణ్ముఖి శాంభవి
నాగముద్రలైదు పట్టి
యూగి యూగి యఱవనైతి ॥ఏ॥ 2

నాదు బింపు కళల మధ్యము బిందు
కళల మధ్యము మూఁడక్షరములా
మోదమొంద నిమిడె ప్రణవము
వేదహృదయ మెఱిఁగితేని
వాదరహిత ప్రణవపదము
నాదమగుచు మ్రోయునని నే
నాదరించి వినఁగ నైతి ॥ఏ॥ 3

తారకమును తఱచనైతిని నే తఱచ నైతిని
ఆ పరమ తత్వ
సారమేదో తెలియ నైతిని
ఊరకే వృథా పదాల
మేఱగాన లేక సతము
ఘోర విషయ వార్ధిమునిఁగి
దాటెఱుంగలేక చెడితి ॥ఏ॥

అఖిలలోక ములక ధీశుఁడు ఆ లోక ములక ధీశుఁడు
ఆఖైలలీ గురుఁ
డఖిల క్షేత్రములకు నాథుఁడు
సుఖము దుఃఖ జగంబు నకు వి
ముఖుఁడు మొహియదీన్ బాషా
సఖులతోడను కలసి మెలసి
అఖిల రూపును గంటిగాని ॥ఏత॥ 5

క. అహమస్మి బ్రహ్మమను మీ
మహిమంత్రము లెన్నియైన ॥ మదినెంచకుమీ
మహనీయు లీ రహస్యము
సహజసమాధిని వచించి ॥ చనిరి యథేచ్ఛన్

క. ఏ రెమునా నది జేరెడు
దారిని గాచినది మాయ ॥ దాటఁగ్రక బల్
ధీరత ద్యుతి వశమగు గం
భీరత యోగ్యతసమాధి ॥ వృత్తులు వలయున్

ముఖారిరాగం - అటతాళము

తపసు లేల జేసెదరు తత్వమును తఱచి చూడరే
అపరమగు తా బ్రహ్మమేనని
యెపుడు తత్వం పదము తెలియఁగక ॥తప॥ 1

అహ మనెడు రెం డక్షరంబులు
ఇహపరాల కా కరములై
సహజముగ నహమస్మి బ్రహ్మము
మహిత ధర్మము లరయ లేక ॥తప॥ 2

ఇచ్ఛతో తత్వమసి వాక్యము
లుచ్చరించుచు ననిశము
అచ్ఛమగు లక్ష్యార్థసంపద
స్వచ్ఛ పదమున ముక్తి బడయక ॥తప॥ 3

ఈ రహస్య మెఱుంగఁ జాలక
మేరు ధీరులు నయ్యయో
ఏరి మా కిఁక దారి జూపే
వార లెవ్వారనుచు వేఁడిరి ॥తప॥ 4

మహిత శ్రీయాఖైలలీ గురు
డహ రహంబు ప్రసన్నుఁడై
మొహియదీన్ బాషా కొసంగిన
సహజ జ్ఞానపదంబు; తెలియక ॥తప॥ 5

శ్రీరాగము – ఆటతాళము

వినవేర రిదిగానరు తత్వం అసి
యననేమొ గమనించరు
వినవేర రిదిగాన రనయ మింద్రియజాల
మున భ్రాంతులై విషయా
ర్జన మత బధిరులై ॥విన॥ 1

త్రియరామము లెఱుఁగరు తారకమధ్య
త్రయ రూపములఁ జూడరు
త్రియశక్తులకు సుతుఁడు
త్రయలోక జనకూడు
త్రయగుణా్యా తీతుఁడు
త్రిపుటి నంటని యాత్మ ॥విన॥ 2

తద్రామ మ సి రామము త్వంపద రామ
మిది బ్రహ్మ వాక్యార్థము
సద్రూప మున జగము
చిద్రూప మున పరము
తద్రూప మేకమై
భద్రాత్మ యగు జ్యోతి ॥విన॥ 3

ఎందాక బతిమాలుదు ప్రేమతో భక్తి
చందా మేమని దెల్పుదు
అందమైన బ్రహ్మా
నందము నమ్మనియాము
పొందవచ్చును పూలు
క్రిం దేమ కొనురీతి ॥విన॥ 4

మది యీశ్వరస్థానము బ్రహ్మైక్య వాహం
బదియా త్మకు రూపము
హృదయమందిది నిల్పి
అదె బ్రహ్మమని యెంచి
తుదకు మొహియదీన్ బాషా
పథగాములై దీని ॥విన॥ 5

క. భక్తికి మూలము నిజమగు
వ్యక్తియె వ్యక్తతను బొంది యవ్యక్తమునా
సక్తిని జెందక ధృడమతి
వ్యక్తియె బ్రహ్మత్వమనుచు వీక్షించు మెదన్

క. యోగములు సాధనంబులు
యాగము లధికంబుజేసి యలసిన ఫలమే
రాగద్వేషము లణచక
భోగ పరాయణత మాని • పొందుము పరమున్

క. జా(గత్స్వప్న సుషుప్తుల
వ్యగ్రితగని సాక్షివగుచు • పరఁగుచు తన నా
సా(గమునందున దృష్టిని
ను(గత నిల్పారె సమాధి • యూహించు నెడన్.

మారుతరాగము - ఆటతాళము

విను మహైశ్చర్య మిదియు వినిపింతు నకటా
తనువులో బ్రిహ్మమట తా గాంచు టహహా ॥విను॥ 1

జన్మమె త్తితి గాని జీవునకు సుఖమెఱుఁగ
సన్మాన మెవ్వరికి సేయ లే నైతిన్
తన్మయంబేదో యా తత్వమేదో తెలియ
దు న్మనియోగ మే లాగు సాధింతున్ ॥విను॥ 2

ధనధాన్యములు గూర్చి ధరగానకను తిరిగి
వినయ మేమియు లేక విఱ్ఱ వీగుచును
మనమునను తను గర్వ మును నొంది మండిపడి
తనకన్న ఘనులెవ్వ రనుచు నే చచ్చున్ ॥విను॥ 3

అయ్యయో యీకాయ మంధకారము నొదిగి
శయ్య సుమములపండి సౌఖ్యమొందుచును
వెయ్యి మాయలు బన్ని కయ్యంబు లనుబెంచి
(వయ్యలై తుదియముని ద్వారంబు జేరున్ ॥విను॥ 4

భాగ్యవంతుల మంచు భగవద్గృహంబుల
యోగ్యమని గట్టింతు రదియేమొ వారు
భాగ్యహీనుల బుధుల పట్టెడన్నంబిడ ర
యోగ్యులా పాషాణ ముల కిడెదరేమో ॥విను॥ 5

సోహమంతఃకరణ మందున్న దేయాత్మ
దేహియంచును శ్రుతుల శ్రుతపర్చికొనుము
మోహరహితపదాన మొహియదీన్‌బాషా సం
దేహములు ఆఖైలలీ గురుడు మాన్పె ॥విను॥ 6

ముఖారి రాగము – అదితాళము

ధరణి నరజన్మమేటికి దుర్లభ మయ్యయ్యో
పరమాశ్రమలోర్చు పెట్టులో
గురువా గురువా యని
మురయుచును నే
నఱచుచును వలదంచు వేఁడితి ॥ధర॥ 1

గురువుక్షణభంగుఁడాయెను
అమనస్క మందు
తరణి తుదమోద లాయెను
అరసి జూచిన నాత్మ నేనట
విరుకు దెల్పగ
మొరలు బెట్టితి ॥ధర॥ 2

చెలిమి విలంబమూయెను అంత కంతాకు
తెలివి తేజమై నిలిచెను
వెలయు కన్నుల పాప వోయని
తలఁచి బిలిచిన పలుకవై తే ॥ధర॥ 3

వినుమీ తేజ స్వరూపము నాదామైయుండు
కనుమీ సుషుమ్నా భావము
మునుపునీది య నాదిరూపము
జననమే యీ భేదమాయెను ॥ధర॥ 4

ఇలపై కలకాలమున్నా నిలిచినా దేహి
ఫలమా నిను గాన కున్నా
తెలివిలోపల తెలివి నీవని
తెలిసి తెలివై కలియకున్నా ॥ధర॥ 5

కలిమూక సంహరించి ఫాతిమ సుతుఁడు
కలికమై యవతరించి
తెలిపె మొహియదీన్ బాషా
కలవిగాని నివృత్తి మార్గము ॥ధర॥ 6

క. మాయ తేజ ద్వయమును
సోయగముగ నేక పరచి • చూడ సుషుమ్నా
తోయము చిన్మయ రూపము
కాయములో సూటిచూడ గలవు నిజముగన్

క. కమలములు మూల గుహ్యము
లమలత నాభియును పక్ష , మరయఁగ కంఠ
క్రమమును భ్రూమధ్యంబును
విమల సహస్రార మనఁగ • వెలయును గనుడీ

క. మేనున నింద్రియములు పది
మానుగ వాయువులు విషయ • పంచక మెదయున్
పూనియు నిరువదినాలుగు
వానిలొ జీవుండు క్షేత్ర • వాసిగ నుండున్

సావేరిరాగం – ఆటతాళము

తమ్ముఁడా నీతగవుఁ దీర్చెదను
ఔరౌరా ఓ నా

తమ్ముఁడా నీతగవు దీర్చెదను
తమ్ముఁడా నీతగవు దీర్చెద
నిమ్మగా నాఖైల లీషుని
నమ్మి పద కంజ ద్వయం బది
సొమ్మనుచు జపియించుచును నే ॥తమ్మ॥ 1

వాఁడు వీఁడని వగచు చుండుదురు
కలియుటకు తగువు
వీడఁజెప్పే సాక్షి లేఁడనుచు
వాఁడె యగుణుం డీశ్వరుండన
వీఁడె సగుణుఁడు జీవుఁడేయన
కూడు గుణ నిర్గుణము తగువా
నాఁడు తీరెను తానె సాక్ష్యము ॥తమ్మ॥ 2

తాను నేననె తత్వ భేదమును
తరచితే తనలో
తాను నే నేకమై నిలుచును
మానుగా నవనీత ఘృతముల
గానఁ బడియెడు ద్వివిధ రుచిగతి
మేను నాత్మల కరయఁ గావలె
గాని తుదకవి యేకమౌగద ॥తమ్మ॥ 3

ఇట్టిదని యనరాని దోం పదము
ప్రణవ మది నిజము
ముట్టినది మూఁడేకమై గనుము
అట్టి నాదముతోను నరుఁడై
పుట్టి వేర్వేరుగ ప్రపంచము
మట్టు పఱచియు మాయ యనునొక
గుట్టుపెట్టి నటించుచున్నది ॥తమ్మ॥ 4

విన్నవించితి వినర నాయన్నా
   ఆదరణ తోడుత
నిన్ను తలచితె లేఁడు నీకన్న
పన్నుగా తరచుటయె తగువది
మున్ను తగు పెద్దలు వచించిరి
సన్నుతించఁగ ప్రకృతి జీవుల
కున్నదిఁక రవ్వ పడనేల ॥తమ్మ॥ 5

వచ్చి పోయెడి జీవుఁ డీశ్వరుఁడు
   కుంభకము నెఱిఁగితె
స్వచ్ఛమై కన్పడును నీశ్వరుఁడు
ముచ్చటగు రేచకము పూరక
మిచ్చతో నడిపించు వారికి
ప్రచ్ఛ చీఁకటి వెలుగు నెదలో
వచ్చు సర్వము విశదమౌను ॥తమ్మ॥ 6

ఇచ్ఛ మాత్రుం డాత్మ తాననుచు
   ఆగామి సంచిత
తుచ్ఛ ప్రారబ్ధములు గాననుచు
ఉచ్చరించుచు తాను వాఁడై
స్వేచ్ఛగా గనువాఁడు తానై
అచ్ఛమగు బ్రహ్మ స్వరూపము
దెచ్చుకొనె మోహియదీన్ బాషా ॥తమ్మ॥ 7

క. విను జ్ఞానేంద్రియ ములు నై
దును కర్మేంద్రియము లయిదు • తోడ్పడఁడు గాని
తనువు రథాకృతి నీమే
దిని సంచారంబు సేయు • దినమున్ రేయున్

క. కరములు వాక్పాదంబులు
బరఁగంగా మూల గుహ్య • బహిరేంద్రియముల్
వరుసగ త్వక్చక్షులు ఘా
స్వర కర్ణఘ్రాణ జిహ్వ • జ్ఞానేంద్రియముల్

సావేరిరాగము - ఆటతాళము

శోధించినాను ఆత్మను నేను
 శోధించి నాను
శోధించినాను నా ప్రజ్ఞాన బ్రహ్మను
సాధించితిని ప్రత్యగాత్మలోపలి జ్యోతి ॥శో॥ 1

పంచకోశముల కవ్వలనే రూపించు తత్వముల
గాంచి యాత్మకారా హంస స్వరూప మా
ర్జించి యమనస్క సామ్రాజ్య ప్రపంచము ॥శో॥ 2

కోలా హలముగనూ
సలిపితి శౌచ శీలాచారమునూ
స్థూల సూక్ష్మ కారణ స్థానముల కాది
మూలమైన పరబ్రహ్మ స్వరూపము ॥శో॥ 3

నాదానందమును ఆకర్ణింప
 నాదుబిందులనూ
మోదముగా కళను జేర్చి వినుచుండఁగా
నాది యోంకార సమాధి ప్రత్యగాత్మ ॥శో॥ 4

నను జూడ జూడ మును స్నేహములు
మనమూన వీడ

అనునాయా మాయా విద్యలజీవేశ్వరులై తి
తనువై తి మనమైతి ఘనసత్ పరమాత్మనై ॥శో॥ 5

సహకారాకరుఁడు అఖై లలీషా
మహి ప్రభాకరుఁడు
మొహియదీన్ బాషా సమ్మోదమలరఁగఁగాచి
ఇహపరపదపూల నిచ్చెను అమరుగు ॥శో॥ 6

క. వ్యాన ప్రాణ సమాన య
పానోదానంబు లై దు, వాయువు లందున్
గానఁగ నయ్యేడు జీవుఁడె
నేనని వచియించు శుద్ధ, నిర్గుణవృత్తిన్

క. కామ మను పశువుగొని హృద్
హోమమునన్ గాల్చకున్న, నుత్తవి మఖముల్
నీమములు మిగులఁ జేసిన
కామము రహితంబుఁగాదు, కఠినాత్ములకున్

క. ఎవ్వని నిరసించుచు నెద
నొవ్వంగా నుడువ వలదు, నూర్కొని నరులం
దెవ్వియొ సుగుణము లుండును
దివ్వెకు వెలుగుండురీతి, తెలియఁగ వశమే

శ్రీరాగము – ఆదితాళము

యోగముద్రి విడుమీ నీలో
దాగిన హరిగనుమీ
బాగుగ శ్రీయాఖైల లిషాగురుఁ
డా గతి దెలుపు సుమీ ॥యో॥ 1

సత్తు చిత్తు ద్వయము చిన్మయ
చిత్త మీవు గనుము
అత్తిరి చిణి చిణి ఘంటారవములు
ఉత్తవౌను వినుము ॥యో॥ 2

చూడ చిత్రమైన మహిమా
జాడను దెల్పెద నా
ఈడా పింగళ నడుము సుషుమ్నా
నాడియె తాననుమా ॥యో॥ 3

నాదు బిందు కళలా నెమ్మది
పాదుకొనిన యవలా
నాదము నాలింపుము భ్రూత్రికుటి
వాద మణచి యచట ॥యో॥ 4

ఆనందము నెదగనుమా తా నహ
మస్మి బ్రహ్మమనుమా
ఆనందో బ్రహ్మే తివ్యజానాల్
అను శ్రుతి మఱువకుమా ॥యో॥ 5

త్వంపద లక్ష్యమును ఆ ఖై
లలి గురు బ్రహ్మమును
సొంపుగ మొహియదీన్ బాష్యా గని
సోహమందు వినెను ॥యో॥ 6

క. పాపము గానక మాయా
కూపమునన్ బడి వివేక • శుద్య మెఱుఁగకన్
దీపుల రుచి మఱగియు కను
చూపే చరితార్థమంద్రు • క్షుద్రులు భ్రాంతిన్

సాధన చతుష్టయము నా
మోదముగా నభ్యసించి • బోధాత్ముఁడవై
వేదాంత విధుల నేర్చి స
మాధిని గ్రహియించి సిద్ధి • బడయుము పేట్కాన్

తత్వ మసీ యని సస్వం
గత్వంబునఁ దెలిసి బుధులు • గాంచిరి నిర్మో
హాత్వంబగు నపవర్గము
తత్వజ్ఞులు తరచినట్టి • తాత్పర్యమునన్

పీల్వారాగము - ఆటతాళము

ఓం కారమే జీవమనుచు నమ్మి
నాకారమునను వీక్షించు
ఏకమౌను నీలో ఆకారమును బొంది
ఆకంటి నడుమ నీ
వఖిలామై నిలిచెదవు ॥ఓం॥ 1

ఓంకారమునకు నాదామునకు భేద
మున్నా దేమిటో తెలియ వలయు
ఓంకార మిహమగును నాదాము నీవగును
శంకలెంచక తనుతాసాధించిజూచితె ॥ఓం॥ 2

తొలిజన్మ పదము లన్నిటిని తలఁచి
తలఁచి నే జాలి నొందితిని
ఇలకొన్ని జన్మములు ఈజన్మ మున జరిపి
తెలివిలోపల తెలివై తే జాము కనుగొంటి ॥ఓం॥ 3

ఆది యనాది మర్మంబు తెలివి
సాధించి గనుట ధర్మంబు

బిందు బీజము నందు నీవై నిలిచి నాద
మందు లగ్నంబై యా నందాము నొందెదవు ॥ఓం॥ 4

నేనై నను జూచు చుంటీని ఆఖై
లలి గురు నచట గంటీని
జ్ఞానసమాధి మొహియదీన్ బాషా సం
ధాన ధ్యాన మిదియె తర్కించి చూచితె ॥ఓం॥ 5

సావేరిరాగము - ఆటతాళము

గురునిఁ గోరవలెరా తత్వము
మఱుగును గనవలెరా
గురునిఁ గోరవలె మరుగును గనుటకు
దురిత భవంబుల దురిమి మనంబున ॥గురు॥ 1

చారుతరంబైన ఆత్మ
కారా కారమున
తారక సాంఖ్యము తరచి తరచి మది
సారె సారె కమ నస్కపదంబున ॥గురు॥ 2

నరజన్మం బెత్తి హరిని
నరయలేని తిత్తి
పురుగు సుమీ భారత యితి హాసము
లెఱిఁగి వచియించిన నేమి ఫలంబగు ॥గురు॥ 3

ఆరు గుణము లణచి ప్రకృతిని
వేరుజేసి నిలిచి
తారక మందున తత్వము గనుగొని
నేరిచి యెఱుకలో యెఱుకను నిల్పియు ॥గురు॥ 4

తరముగాని తత్వం పదముల
వరయ మిట్లు సత్యం
బెఱిఁగిన వారికి నరకము లేదిక
పర బ్రహ్మమగు ప్రత్య గాత్ముఁడగు ॥గురు॥ 5

మహి యాఖైల లిషా కరుణకు
మొహిదీయను బాషా
శిరిమిడి వెరువక స్థిరమై పరమై
పరం జ్యోతియై పరఁగిన విధమిది ॥గురు॥ 6

మారుతిరాగము - ఆదితాళము

నిన్ను నమ్మితి బ్రోవ రాదా నను బ్రోవరాదా
ఔర నాసామి జగదధిష్ఠాన

సన్నుతించెద నౌరా
మన్ననతో మన సా రామమంద నిశాము
నున్న సుమ శత సుప్రకాశ సౌరభకార ॥నిన్ను॥ 1

చేసిన నేరము లేమి వాసిగ నీకు
దోసిలొగ్గితి చూడ వదేమి
దాసూడ గద కరుణ దలఁచి రక్షింపూము
భాస మాన జ్ఞాన భావ పూరిత మతిని ॥నిన్ను॥ 2

ఇడుము లొసఁగుట న్యా యమ్మా కఠిన హృదయ
విడుము విడుమిది ప్రౌఢతనమా
వడిగట్టితివి నా పా పముఁలా లాభమ మేటి
కడగండ్లఁ దప్పించి కడు సూఖ మిడుమింక ॥నిన్ను॥ 3

కొంచ మలసినది నా తనువు కనికర హృదయా
మంచి మంచిదిర మన వినవు
కించలేదు పంచ సంచలం బుండిన
వంచన సేయకు వరము లొసఁగుధీర ॥నిన్ను॥ 4

సాక్షి స్వరూపము నందె స్థూలము నిల్ప
సూక్ష్మకారణము లయమొందె
దీక్షచేఁ జూడ బ్రహ్మత్వమీదియె నిన్ను
వీక్షించె మొహియదీన్ బాషా ఆఖైలలిషా ॥నిన్ను॥ 5

జంఝూటిరాగము - ఏకతాళము

శ్రీగురు ఓం, శ్రీగురు ఓం, సత్యము చిత్కళానిధీ ॥శ్రీ॥
ధరణి చరాచర స్థూల సూక్ష్మ బం
ధుర శరీర శ్రీ॥ శ్రీ॥
అక్షయుఁ డవ్యయుఁ డక్షరుండు బహు
నిక్షేపుఁడవు ॥శ్రీ॥
శిక్షమాని రక్షణఁ జే యుటకు
దీక్ష వహింపుము ॥శ్రీ॥ 2

లక్ష్యభావ మీక్షించి నప్పుడు
సూక్ష్మ కరుండవు ॥శ్రీ॥
వక్ష్యమాన స్తోత్రములు జేసిన నొక
యక్షరము దొరకదు ॥శ్రీ॥ 3

ఈక్షితి దయ నీక్షణ జేసి సు
భిక్ష మొసంగిన ॥శ్రీ॥
పక్షపాత మే టికి రక్షకుఁడవు
దాక్షిణ్య నిధీ ॥శ్రీ॥ 4

యక్ష కిన్నరులు నుతించిరి యే
కాక్షరి నీ వని ॥శ్రీ॥
కక్ష కలిగి కలిని సంహరించిన
సాక్షాత్కాలికము ॥శ్రీ॥ 5

త్రియవస్థల త్రిగుణంబుల
త్రియ మూర్తుల కతీతుఁడవు ॥శ్రీ॥
త్రియీ స్వరూపుఁడ త్రికూట నిలయుఁడ
త్రయంబ సుతుఁడవు ॥శ్రీ॥ 6

చిదానందుఁడవు బుధానుమతుఁడవు
సదా శివుండవు ॥శ్రీ॥
ముదావహుండవు శ్రుతీ ప్రసిద్ధుఁడవు
హృదంత రాళుడవు ॥శ్రీ॥ 7

నవలేశములై యవని నవతరించిన
రవి తేజుఁడవు ॥శ్రీ॥
నవ బ్రహ్మ నవ సంస్కార నదీ
నవీనాధిపతీ ॥శ్రీ॥ 8

శరణు శరణు శ్రీ యాఖైలలీ గురు
చరణాబ్జములకు ॥శ్రీ॥
మఱయుచు వేడెదు మొహియదీన్ బాష్యా
వరద భజించెద ॥శ్రీ॥ 9

ముఖారిరాగము - ఆదితాళము

జోహారు గురుని చరణంబులకు
నా చేతులార చేసిన పాపంబులు
నీహార లేశమై రహితంబౌ ॥జో॥

మోహ కామముల మురయక మనమున
దేహి ననుచు సద సద్వివేకముతో ॥జో॥ 1

సహకారం బొసఁగు సాకారాత్మన్
సంశయ రహితంబై సహజా మ నస్కమగు సకలంబున్
ఇహపర పేక్షల మతి బరిమార్చిన
అహమస్మి బ్రహ్మంబు నిజంబని ॥జో॥ 2

ఆధారంబైన ప్రణవార్థమును నేజెప్పెద నది మూ
లాధార కమలమున బుట్టును
మోదముగా సహ స్రారము జేరియు
నాదమగును నది నేనని తెలిసియు ॥జో॥ 3

ఓనా రెండింట నుద్భవ మాయెన్ పర అపరా ప్రకృతులు
నీనా నేనదియు నిదియనఁ బరగెన్
మానితముగ నాత్మా నాత్మలు గని
తా నిజమై తన్మయమై యహమై ॥జో॥ 4

శ్రీ యోమాఖైల లీషా ప్రభువున్
నుతియించితె సకలము

శ్రేయస్సైన్సిద్ధియగు కోరికలున్
హేయ ఉపాదేయములు గ్రహించియు
సోయగముగ తత్వ మసి నేనని ॥జో॥

కన్నులనడుమ తా చిన్మయుఁడై అఖైలలి గురుదెదలో
వెన్నెల బయల నాపో జ్యోతై
యున్న మహాతత్వార్థ మెఱిఁగియు
గన్న మొహియద్దీన్ బాష్యావలె ॥జో॥

కమాచిరాగము - ఆదితాళము

నినునా గతియని నే ధ్యానించెద
నను రక్షించుము - నరనాథా ॥నిను॥

నిను నమ్మితి నమ్మితి బ్రోవుమునన్
గనుగొని విడువకు ప్రణవనాదా
మనమున ననిశము వినయముతో నతి
ఘనముగ వేడెద శ్రీనాథా ॥నిను॥ 1

సకలోప నిషత్సారము దెలిపియు
వికలతబాపు వివేకముతో
అకలుషమగు లక్ష్యార్థము బ్రహ్మం
బేక త్వంపద ప్రత్యగాత్మయని ॥నిను॥ 2

పంచకోశముల నెంచి మించి యెది
రించి యవస్థా త్రియసాక్షి
సంచిత ప్రారబ్ధముల కతీతమై
అంచిత యాత్మ ప్రకాశము ముందర ॥నిను॥ 3

ఆత్మాకారా కారిత్వముతన
స్వాత్మల యాంతక యోగమదే
ఆత్మా నాత్మ వివేకం బిడ్చట
నగుపడు నాహం బ్రహ్మం బనుచును ॥నిను॥ 4

ప్రజ్ఞానం బ్రహ్మం బని సత్యము
ఆజ్ఞాపించెను శ్రుతులందా
సౌజ్ఞయందె సమ చైతన్యం బను
విజ్ఞానమె నిర్వాణ పదంబని ॥నిను॥ 5

సోమ సూర్య వహ్ని మండలముల
నే మహనీయుఁడు వెలుఁగునో యతఁడే
భూమిని శ్రీ యా ఖైలలిషా గురుఁ
డా మొహియదీన్ బాషా ప్రభుఁడని ॥నిను॥ 6

జాలికాంభోజిరాగము - ఆదితాళము

మాయా జాలములోను మఱుఁగై యున్నవాని
మహిమ దెలియనైతినే అమ్మయ్య 1

కన్నవా రిల్లాని మన్నానఁ జేసితి
ఎన్నాటి కరుగానుగా ॥అమ్మయ్య॥ 2

మాసములు పది రెండు మోసి గని పెంచినను
బాసి తత్త్వని తిడితీవి ॥అమ్మ॥ 3

బొమ్మ నిట్టాటలను బొమ్మ రిండ్లను బెట్టి
సొమ్ములనిడి చెప్పితి ॥అమ్మ॥ 4

ప్రకృతి సఖులను గూడి వికృతి జెందితి గాని
సుకృత మెఱుఁగ నైతినే ॥అమ్మ॥ 5

ప్రకృతి సఖులన శబ్ద స్పర్శాది పంచకమె
సుకృత మేనని యెఱుఁగూటే ॥అమ్మ॥ 6

అదినేను ఇదినీవు అని మోసబుచ్చిరి
అది యీది నేనైతిగా ॥అమ్మ॥ 7

సహజా మ నస్కాని
సహ చర్యమునఁ జూడ
ఇహము పరమైతోఁ చెనే ॥అమ్మ॥ 8

సత్య మిదియని తెలిసి
నిత్య ధ్యానము నిలిపి
ప్రత్యగాత్మయి యుంటినే ॥అమ్మ॥ 9

తానె తానను తత్వ
జ్ఞానము తెలియకను
పూని నోముల నోచితి ॥అమ్మ॥ 10

మహి నాఖైలలి గురుఁడు
మొహియద్దీన్ బాష్యాను
మహిమ ప్రబోచుట వింటినే ॥అమ్మ॥ 11

రాగము - ఏకతాళము

భావమె జ్యోతి భవ భయ హరణము
జీవము రామము జానకి కాయము 1

దేశము దేశము తిరుగుట యేలా
దేశకుని కృపన్ దేహియె దైవము 2

ఈ సంసారము కోసముఘోరా
మోసము లేలా జేసునా కుజనుల్ ॥భావ॥ 3

తను గనవేమి మనసా ఘనమా
ఘనుఁ డను కొనినను చనవలె ఒక పరి ॥భావ॥ 4

వెరువక స్థిరమై పర బ్రహ్మమై
పరం జ్యోతియై పరంబు గనుమీ ॥భావ॥ 5

ధర నా ఖైలలి గురువరు నమ్మిన
వర మొహియ్య దీన్ బాష్యా పద మిది ॥భావ॥ 6

శ్రీయుత మాసాబత్తుల - పద్మనాభముగారి కీర్తన

సావేరిరాగము - ఆటతాళము

గురుని దెలియని జన్మ మెందూకు
ఓ వెఱ్ఱి మనసా
గోప్య మెఱుఁగని జ్ఞాన మెందూకు
గురుని దెలియని జన్మ మెందుకు
గోప్య మెఱుఁగని జ్ఞాన మెందుకు
హరిని దెలియని యాత్మ యెందుకు
నిరసనంబై నిష్ఫలంబౌ ॥గురు॥ 1

ఎన్ని జన్మము లెత్తితేనేమి
గురువరుని పదములు
సన్నుతించని నరుని గతియేమి
అన్నవినుతన్మయుడవై తా
నున్న సకలము తానెతానై
కన్నులారా జూడకున్నను
ఎన్ని సాధనములను జేసిన ॥గురు॥ 2

తాను తానై నిలిచి వెలిగెడవు
తనలోని తత్వము
తరచి గన్నులగాంచి పలికెదవు
పూని సద్గురు పాద సేవను
మోహమున కడు జేయ నేర్చిన
జ్ఞాని మోక్షము బొందగలుగును
వానిదే జన్మంబు నిక్కము ॥గురు॥ 3

గురువరేణ్యుని కరుణతోడు తను
వీక్షించి యొసఁగిన
గూఢమంత్రమె ముక్తి నిచ్చును
హరిని గనియెడు దారి దొరకును
దురితములె కడు జేయుచుండిన
దొరకునే హరిమరుగు నరునకు ॥గురు॥ 4

నేను నేనని వాద మాడెదవు దేహంబు విడిచిన
నేను ఏమైపోవు తెరుగావు గాన శ్రీయాఖైలలీ గురు
ధ్యానమందున నిలిచి జీవ
జ్ఞాన మెఱిఁగిన పద్మనాభు ని
ధాన మిదె వేరేమి యున్నది ॥గురు॥ 5

మాసాబత్తుల పద్మనాభముగారి జనకులు సుబ్బదాసుగారి

కీర్తనలలో నొకటి

జీవుఁడే నీ హృదయమున గురు
దేవుఁడై యున్నాఁడు రా
భావమే నీ యోగ జనితము
నీవు నినుగని చూడరా ॥జీవు॥ 1

తరచి శాస్త్రము లెల్లఁజదివిన
తనను దెలియక కల్ల రా
మరుగు దెలిసిన తాను నిజమై
మహిమ శాస్త్రము తానెరా ॥జీవు॥ 2

దేవభూములు గుహలు వెదకిన
దేవుఁ డొక్కఁడె చూడరా

కేవలము నీ మనసు ఒకపై
కినుక విడి గురుజేరరా ॥జీవు॥ 3

ముసిడికాయలో పురుగుచందము
పుడమి నాళలు వీఁడరా
అసి పదార్థము గురు పదాబ్జము
స్థిరముగా నది నిల్పురా ॥జీవు॥ 4

హరి నెఱుంగని జన్మ మెందుకు
నాత్మలో శోధించరా
హరియె గురుఁడె జగము లోపల
అలరుచుండెను చూడరా 5

మాటిగా నీ హృదయకోశము
మాటులోపలఁ జూడరా
కూటమై యున్నాఁడు సద్గురు
బాటగని విహరించరా ॥జీవు॥ 6

చూపు లోపల నేకరూపము
ప్రాపు గోరుచు నుండరా
ఆ పరబ్రహ్మ స్వరూపము
నైన తత్వము తానెరా ॥జీవు॥ 7

వరదుఁడై నా షైలలీగురు
చరణ సన్నిధిఁ జేరరా
పరమ నిలయుఁడు సుబ్బదాసుని
కరుణ నేలిన కర్తరా ॥జీవు॥ 8